మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 121 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## సీఎం రేవంత్‌తో ఆనంద్ మహీంద్రా భేటీ

- రాష్ట్రంలో పెట్టుబడుల విషయంపై కూడా ఇద్దరి మధ్య చర్చలు
- స్కిల్ వర్సిటీలో భాగమవుతామన్న ఆనంద్ మహీంద్రా

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో మహీంద్ర గ్రూపు చైర్మన్ ఆనంద మహీంద్ర సమావేశమయ్యారు. తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేయబోయే స్కిల్ యూనివర్శిటీలో ఆటోమేటివ్ విభాగాన్ని తీసుకోనున్నట్టు ఆయన తెలియజేశారు. జూబ్లీహిల్స్‌లో సీఎం నివాసంలో ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలో పెట్టుబడుల విషయంపై కూడా ఇద్దరి మధ్య చర్చలు జరిగాయి. స్కిల్ వర్సిటీలో భాగం కానున్నట్లు ఆనంద్ మహింద్రా తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ వేగవంతం చేయండి

- నిబంధనల ప్రకారమే ఎల్ఆర్ఎస్
- 3నెలల్లో ప్రక్రియ పూర్తి చెయ్యండి
- కలెక్టర్లతో సమీక్షలో మంత్రి పొంగులేటి
- ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు
- మధ్య దళారుల ప్రమేయం లేకుండా చర్యలు తీసుకోవాలి
- క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావుండకూడదు
- అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశం



హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ రాష్ట్రంలో నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) పక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శనివారం భూపాలపల్లి పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అక్కడి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిబంధనలకు లోబడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించాలని సూచించిన మంత్రి.. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తీసుకుంది. అప్పట్లో 25.70లక్షలు రాగా అందులో హెచ్ఎండీఏ పరిధిలో 3.58లక్షలు, జీహెచ్ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల్లో 6లక్షలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి పరిధిలో 1.35లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దరఖాస్తుదారులు నాలుగేళ్లేగా ఎదురు చూస్తున్నారని, వీటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నిబంధనలను దృష్టిలో ఉంచుకుని భూముల క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్న మంత్రి.. దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్షలాది కుటుంబాలకు లబ్ది చేకూర్చే ఎల్ఆర్ఎస్‌ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఈ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు.

మిగతా 2లో..

# పెట్టుబడుల వేటలో..

## అమెరికా పర్యటనకు సీఎం రేవంత్

- ఐటీ శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందం
- దక్షిణకొరియాలోనూ పర్యటించనున్న ముఖ్యమంత్రి
- పదిరోజుల పాటు పలు దిగ్గజ కంపెనీలతో చర్చలు



హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా ప్రయాణం ప్రారంభం కానుంది. శనివారం రాత్రి ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరారు. నేటి మధ్యాహ్నానికి ఆయన అమెరికా చేరుకుంటారు. దాదాపు పదిరోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో జరిగే ఈ టూర్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ టూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. వేకువజామున 4.35 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కలిసి అధికారుల బృందంతో అమెరికా, దక్షిణ కొరియా టూర్‌కు వెళతారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ బృందం న్యూయార్క్ చేరుకుంటుంది. ఆరోజు విశ్రాంతి తీసుకున్న తర్వాత నాల్గో తేదీ నుంచి అధికారిక కార్యక్రమాల్లో సీఎం బృందం పాల్గొంటుంది. నాల్గో తేదీన మొదట న్యూజెర్సీలో ఉన్న ప్రవాస తెలంగాణ ప్రజలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవుతారు. వీలున్నంత వరకు రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయాలని వారిని కోరనున్నారు. అనంతరే ఐదారు తేదీల్లో వాణిజ్య, వ్యాపార ప్రతినిధులతో న్యూయార్క్‌లో రేవంత్ టీం సమావేశం కానుంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించనుంది. ఆరో తేదీ పెప్సికో, హెచ్‌సీఏ ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకొని అక్కడ వరల్డ్ బ్యాంకు ప్రతినిధులతో భేటీ అవుతారు. ఏడో తేదీన డల్లస్‌లో బిజినెస్ సంస్థల ప్రతినిధులతో మరో భేటీ ఉంటుంది. అక్కడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు. తర్వాత రోజు శాన్‌ఫ్రాన్సిస్కోలో యాపిల్ ఉత్పాదక బృందం, ట్రైనెట్ సీఈవో, ఇతర వ్యాపర సంస్థల ప్రతినిధులు, 9న గూగుల్, అమెజాన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమవుతారు. ఆ రోజు సాయంత్రం తెలంంగాణ ఎన్ఆర్ఐలతో మాట్లాడనున్నారు. అక్కడి నుంచి సీఎం నేరుగా దక్షిణకొరియా చేరుకుంటారు. సియోల్‌లో 12,13 తేదీల్లో ఎల్జీ, శామ్‌సంగ్ సహా వివిధ వ్యాపార సంస్థల అధినేతలతో భేటీ అవుతారు. తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం ఉన్న పరిస్థితులు వాళ్లకు వివరించనున్నారు. అనంతరం అక్కడ నుంచి బయల్దేరి హైదరాబాద్ చేరుకుంటారు. పద్నాలుగు రోజుల పాటు ముఖ్యమంత్రి అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటన చేయనున్నారు. ఆగస్టు 14 వరకూ సీఎం షెడ్యూల్ కొనసాగనుంది. సీఎం వెంట సీఎస్ శాంతి కుమారి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సైతం విదేశాలకు వెళ్లనున్నారు. ఆగస్టు 5 వ తేదీన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమెరికా వెళ్లనున్నారు. నేటి నుంచి 9 వ తేదీ వరకూ న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్ , శాన్ ఫ్రాన్సిస్కో, నగరాల్లో పర్యటించనున్నారు. అమెరికాలో పలువురు

మిగతా 2లో..

### పొలిట్రిక్స్

బడికి గైరాజరైతే
టీచర్ బెత్తానికి పని,
ఉద్యోగికి 'జీతం' కట్
రూల్స్ ఉన్నాయని !

అసెంబ్లీకి డుమ్మా ఐనా
బరాబర్ వేతనాలు,
ఆరగించే లీడర్లకు
లేదా మరి ఏ రూలు ? !

-న్యాలకంటి నారాయణ
9346200066

## పులువురు ఐఎఎస్‌ల బదిలీ

- ఎస్సీ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా టికె శ్రీదేవి





హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వికాస్ రాజ్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను రవాణా, హౌసింగ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. స్మార్ట్ గవర్నెన్స్‌తోపాటు కేంద్రంతో కోఆర్డినేషన్ బాధ్యత ఇచ్చారు. కమర్షియల్ ట్యాక్స్ శాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవిని షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా బదిలీ చేసింది.

మిగతా 2లో..

# కమ్ముకున్న యుద్ధ మేఘాలు


- పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు
- ఇజ్రాయెల్‌పై ప్రత్యక్షదాడులు తప్పవు
- స్పష్టం చేసిన ఇరాన్
- ఇజ్రాయెల్ మద్దతుగా రంగంలోకి దిగిన అమెరికా
- భారీ సంఖ్యలో యుద్ధ నౌకలు, ఫైటర్ జెట్ల తరలింపు
- ఇజ్రాయిల్‌లో భారతీయులు అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరికలు చేసిన భారత ప్రభుత్వం



టెహ్రాన్,టెల్అవీవ్ (ప్రజా మంటలు): ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం , మధ్యలో హెజ్‌బొల్లా, ఇరాన్ జోక్యంతో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. హమాస్ చీఫ్ హనియా హత్యకు ప్రతీకారంగా ఇరాన్ , దాని మిత్రదేశాలు ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా దాడి చేసే ముప్పు పొంచి ఉంది. అటు హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా హత్య..ఇటు హెజ్‌బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ మృతితో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాంతో ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా దాడులు జరిగే ముప్పు పొంచి ఉంది. ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా.. ఇజ్రాయెల్ లోపల దాడులతో బీభత్సం

మిగతా 2లో..

## ప్రజా నాడి







## ట్రంప్ ప్రత్యర్థి కమలాహారిసే

- కమలతో డిబేట్‌కు సిద్ధం
- ట్రంప్
- అధ్యక్ష అభ్యర్థుల మధ్య చర్చకు సన్నాహాలు

వాషింగ్టన్,ఆగస్ట్3 (ప్రజా మంటలు): అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అధికార డెమోక్రటిక్ పార్టీ తరపున కమలా హారిస్ అభ్యర్థిత్వం ఖరారైంది. ఈ నేపథ్యంలో ఆమెతో ముఖాముఖి చర్చ జరిపేందుకు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమయ్యారు. ఈ మేరకు ఫాక్స్‌న్యూస్ ఆఫర్‌ను ఆయన అంగీకరించారు. ఈ విషయాన్ని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో తాజాగా వెల్లడించారు. వచ్చే నెలలో వీరి మధ్య డిబేట్ జరగనుంది. సెప్టెంబరు 4న ఫాక్స్ న్యూస్ నిర్వహించే ఈవెంట్‌లో కమలా హారిస్ తో డిబేట్ జరిపేందుకు అంగీకరించా. వాస్తవానికి ఇదే తేదీన ఏబీసీ ఛానల్‌లో జో బైడెన్‌తో నేను ముఖాముఖి చర్చలో పాల్గొనాల్సింది. అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలగడంతో ఆ డిబేట్ రద్దయ్యింది. ఫాక్స్‌న్యూస్ డిబేట్ పెన్సిల్వేనియాలో జరుగుతుంది. బైడెన్‌తో జరిగిన చర్చలోని రూల్స్ అన్నీ దీనికి వర్తిస్తాయి. కానీ ఈసారి పూర్తిస్థాయిలో ప్రేక్షకులు కూడా ఉంటారని ట్రంప్ వెల్లడించారు. అయితే.. ఈ డిబేట్, దాని కండీషన్స్‌కు హారిస్ అంగీకరించారా? లేదా అన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. ట్రంప్‌తో చర్చ గురించి

మిగతా 2లో..

## ఎస్సారెస్పీకి పెరుగుతున్న వరదప్రవాహం

- పెరుగుతున్న ప్రాజెక్టు నీటిమట్టం
- శ్రీశైలం నీటితో నిండుతున్న నాగార్జన సాగర్

నల్లగొండ,నిజామాబాద్ (ప్రజా మంటలు): ఇటీవల కురిసిన వర్షాలకు రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి 23,924 క్యూసెక్కుల వరదనీరు వచ్చిచేరుతోంది. మరోవైపు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్?మానేరుకు నీటి తరలింపు ప్రక్రియ వారం రోజులుగా కొనసాగుతోంది. దీంతో ఆ జలాశయం నీటి నిల్వ క్రమంగా తగ్గుతోంది. నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం డ్యామ్‌కు ఇన్‌ఫ్లో 4.94 లక్షల క్యూసెక్కులుగా ఉన్నది. ప్రస్తుతం అవుట్ ఫ్లో 27,238 క్యూసెక్కులుగా ఉన్నది.

మిగతా 2లో..



మొదటి పేజీ తరువాయి

# ఎల్ఆర్ఎస్ వేగవంతం చేయండి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్‌లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపాలిటీ లు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు తక్షణమే శిక్షణ చేపట్టాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమైన కార్యాచరణను వెంటనే చేపట్టాలని, జిల్లా కలెక్టర్‌లు ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లే అవుట్ల క్రమబద్దీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించిన లే అవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఆమోదించిన లేఅవుట్ యజమానులు, ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి సహాయపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.



# హైదరాబాద్ అంటే డ్రగ్స్ ముఠాలకు హడల్

**- నగరానికి రావాలంటే జంకుతున్న సరఫరా దారులు**

**- తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి..**

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో పోలీసుల వరుస దాడులతో హైదరాబాద్ రావాలంటే డ్రగ్స్ ముఠాలు భయపడుతున్నాయి. డ్రగ్స్ కావాలంటే బెంగళూరు వచ్చి తీసుకెళ్లాలని ఈ ముఠాలు చెబుతున్నాయి. తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణలో ఈ సంచలన విషయాలు వెల్లడయ్యాయి. మాదకద్రవ్యాల విక్రయాలు జరిపే సమయంలో ఈ ముఠా కనిపించకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఆన్‌లైన్లో డబ్బులు చెల్లిస్తే రెండు గంటల తర్వాత డ్రగ్స్ ఎక్కడ పెట్టారో వాట్సాప్ ద్వారా లొకేషన్ షేర్ చేస్తోంది. ఎవరికి అనుమానం రాకుండా చెత్త డబ్బాల్లో రెడ్ కలర్ కవర్‌లో.. చెట్టు కింది భాగంలో బ్లూకలర్ కవర్‌లో.. రోడ్డు పక్కనే ఉన్న బండ్ల కింద పెట్టి డ్రగ్స్ విక్రయాలు చేపడుతున్నారు. మాదకద్రవ్యాలు కొనే వారికి తమ ముఖం కనిపించకుండా ముఠా సభ్యులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని అధికారులు తెలిపారు. బెంగళూరులో ఉన్న కింగ్ పిన్‌ను పట్టుకోవడానికి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వెళ్లారు.

# న్యాయస్థానంలో కాల్పుల కలకలం

**- ఐఆర్ఎస్ అధికారి హత్య**

**- ఏఐజీ అరెస్టు**

**- చండీగఢ్‌లో ఘటన**

చండీగఢ్ (ప్రజా మంటలు): చండీగఢ్ న్యాయస్థానంలో అనూహ్య ఘటన చోటు చేసుకొంది. కుటుంబ వివాదాల కారణంగా కోర్టుకు వచ్చిన అల్లుడిపై అతడి మామయ్య కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హర్‌ప్రీత్ సింగ్ నీటిపారుదల శాఖలో ఐఆర్ఎస్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారు. అతడి మామ మాల్వీందర్ సింగ్ సిద్ధూ పంజాబ్ పోలీసు అసిస్టెంట్ ఐజీగా పని చేశారు. ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నాడు. కొంతకాలంగా ఇరు కుటుంబాల మధ్య కలహాలు నడుస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఫ్యామిలీ కోర్టుకు వచ్చారు. వారి మధ్య ఉన్న సమస్యను పరిష్కరించ ఎకునేందుకు ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వ సెషన్‌కు హాజరయ్యారు . ఈ క్రమంలోనే సిద్ధూ బాత్‌రూంకి వెళ్లాలంటూ బయటకు వచ్చాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన అల్లుడిపై కాల్పులకు తెగబడ్డాడు. తుపాకీ శబ్దం వినిపించడంతో లోనికి వెళ్లిన వారంతా షాక్‌కి గురయ్యారు. రక్తపు మడుగులో ఉన్న హర్‌ప్రీత్‌ను ఆస్పత్రికి తరలించారు. నిందితుడిని పారిపోకుండా బంధించి పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. కానీ, ఆస్పత్రికి వెళ్లే మార్గంలోనే బాధితుడు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# దళితబంధు దారి మళ్లితే చర్యలు

**డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరిక**




ఖమ్మం (ప్రజా మంటలు): దళితబంధు దారి మళ్లితే ఊరుకునేది లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరించారు. చింతకానిలో దళిత బంధు అమలుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్దిదారులకు అప్పగించాలన్నారు. దుర్వినియోగంలో లబ్దిదారుని పాత్ర ఎంతో స్పెషల్ ఆఫీసర్లది కూడా అంతేనన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన వారికి రెండో విడుత నిధులు విడుదల చేస్తామని చెప్పారు. దళిత బంధు కింద మంజూరైనవి లబ్దిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా..? అనేది అధికారులు గుర్తించాలన్నారు. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా? అనేది తేల్చాలని సూచించారు. వాటన్నిటిని వారంలోగా గుర్తించి తిరిగి లబ్దిదారులకు అందించేందుకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళిత బందు కింద మంజూరైన యూనిట్లను అమ్మడం, బదిలీ చేయడం నేరమని చెప్పారు. మేకలు, గొర్రెలు ఎందుకు చనిపోయాయని డిప్యూటీ సీఎం లబ్దిదా రులను ప్రశ్నించారు. వాటికి బీమా ఇప్పించారా..? అని అడిగారు. బర్రెలు, ఆవులు ఏమయ్యాయి..? వాటిని ఎక్కడ అమ్ముకున్నారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పనులలో ఉప యోగించాలని అధికారులకు సూచించారు. జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అధికారులు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలన్నారు.

**మహిళలకు రూ.20వేల కోట్ల వడ్డీలేని రుణాలు**

తెలంగాణలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ముదిగొండ మండలం కమలాపురంలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టి మాట్లాడుతూ... మధిర నియోజకవర్గంలో కొద్ది రోజుల్లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులకు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. అంగన్ వాడీలో 3వ తరగతి వరకు ఏర్పాటు చేసి నాల్గోతరగతికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు పంపించే ఏర్పాటుకు నాంది పలికామని అన్నారు. అలాంటి పాఠశాలలు రాష్ట్రంలో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇందిరమ్మ డైరీ చిరకాల వాంఛ ఇదని వివరించారు. నియోజకవర్గంలోని మహిళలను పాడి పరిశ్రమలో వాటాదారులుగా చేసి వారిని పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి 2014కు ముందే ఇందిరమ్మ డైరీని ప్రవేశ పెట్టామని వెల్లడించారు. నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలకు గేదెలు ఇచ్చి వారిని పరిశ్రమలో వాటా దారులుగా చేస్తామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఆర్థికమంత్రిగా బడ్జెట్ ప్రవేశ పెట్టామని తెలిపారు. నియోజకవర్గంలో మిగిలిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే ప్రారంభిస్తామని మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

# అంతరిక్ష యాత్రకు కమాండర్‌గా పెగ్గీ విట్సన్

**- ఎంపిక చేసినట్లు ప్రకటించిన ఇస్రో**

బెంగళూరు (ప్రజా మంటలు): అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాని (ఐఎస్ఎస్)కి చేపట్టబోయే యాత్ర కోసం ప్రధాన వ్యోమగామిగా గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను ఎంపిక చేసినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ యాత్రకు అమెరికాకు చెందిన అనుభవజ్ఞురాలైన వ్యోమగామి పెగ్గీ అన్నటె విట్సన్ కమాండర్‌గా వ్యవహరించనున్నారు. పెగ్గీ విట్సన్.. సుశిక్షుతులైన బయోకెమిస్ట్. ఆమెకు నాలుగుసార్లు స్పేస్‌లోకి వెళ్లిన అనుభవం ఉంది. ఈ ఆస్ట్రోనాట్ 2018లో నాసా నుంచి పదవీ విరమణ పొందారు. ప్రస్తుతం ప్రైవేటు అంతరిక్ష సంస్థ యాక్సియమ్ స్పేస్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. అక్కడ మానవ సహిత అంతరిక్ష ప్రోగ్రామ్‌కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ రోజులు(675 రోజులు) అంతరిక్షంలో గడిపిన మహిళా వ్యోమగామిగా ఆమె చరిత్ర సృష్టించారు. ఐఎస్ఎస్‌కు యాక్సియమ్ నిర్వహించబోయే నాలుగో మిషన్ కోసం ఆ సంస్థతో తమ మానవసహిత అంతరిక్ష యాత్ర కేంద్రం ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇస్రో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇందుకు అనుగుణంగా నేషనల్ మిషన్ ఎసైన్‌మెంట్ బోర్డు.. ఇద్దరు 'గగన్‌యాత్రీ'ల (వ్యోమగాముల) పేర్లను సిఫార్సు చేసినట్లు వివరించింది. ఐఎస్ఎస్‌కి చేపట్టబోయే యాత్ర కోసం ప్రధాన వ్యోమగామిగా గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను ఎంపిక చేయగా.. అనూహ్య పరిణామాల్లో ఆయన యాత్ర చేపట్టలేకుంటే, ప్రత్యామ్నాయ ఏర్పాటు (బ్యాకప్) కింద గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్‌ను ఎంపిక చేసింది. ఈ మిషన్‌ను అమెరికాతో సంయుక్తంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. శుక్లా, నాయర్‌లకు ఈ వారం నుంచి శిక్షణ మొదలవుతుందని ఇస్రో పేర్కొంది. ఐఎస్ఎస్‌లో వీరు.. శాస్త్రీయ పరిశోధనలు, సాంకేతిక ప్రయోగాలు నిర్వహిస్తారు. ఆ యాత్రలో వీరు గడించే అనుభవం.. వచ్చే ఏడాది భారత్ చేపట్టబోయే తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర (గగన్‌యాన్)కు ఉపయోగపడనుంది. గగన్‌యాన్ కోసం ఎంపిక చేసిన నలుగురు వ్యోమగాముల్లో శుక్లా, నాయర్‌లు ఉన్నారు. వీరితోపాటు గ్రూప్ కెప్టెన్లు అజిత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్‌లు కూడా శిక్షణ పొందుతున్నారు. ఈ నలుగురిలో శుక్లా అత్యంత పిన్న వయస్కుడు (39) కావడం గమనార్హం.

# వయనాడు సహాయకచర్యల్లో అద్భుతం

**కొండలో చిక్కుకున్న గిరిజన కుటుంబం గుర్తింపు**

**అతి కష్టం మీద కిందకు తీసుకుని వచ్చిన అటవీ బృందం**

**బృందాన్ని అభినందించిన కేరళ సిఎం విజయ్**

వయనాడ్,ఆగస్ట్3 (ప్రజా మంటలు): కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఓ వైపు మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. అదే సమయంలో సహాయకచర్యల్లో సిబ్బంది నిరంతరాయంగా శ్రమిస్తోంది. ఈ రక్రమంలో గిరిజన కుటుంబాన్ని కాపాడిన తీరు ఇప్పుడు సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. విపత్తులో కొండ చరియలు విరిగిపడటంతో గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు నేటికీ సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా కల్పేట ఫారెస్ట్ ఆఫీసర్ కె.హాషిస్ నేతృత్వంలోని రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ గిరిజన కుటుంబాన్ని రక్షించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అధికారులు తెలిపిన వివరాల మేరకు... ఇంకా అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడుతున్నా సహాయక బృందం సహాయక చర్యలు కొనసాగిస్తోంది. ఈ సమయంలో అటవీ ప్రాంతంలో ఉన్న లోయకు ఎదురుగా ఉన్న కొండపై ఓ గిరిజన కుటుంబం చిక్కుకొని ఉండడాన్ని బృందం గమనించింది. వారిని ఎలాగైనా కాపాడాలనే ఉద్దేశంతో నాలుగున్నర గంటల పాటు శ్రమించి తాళ్ల సహాయంతో కొండపైకి చేరుకున్నారు. అక్కడ పనియా తెగకు చెందిన ఓ గిరిజన కుటుంబం గుహలో చిక్కుకొని ఉండగా వారిని రక్షించారు. కాగా వారు కొద్దిరోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో నలుగురు చిన్నారులు, వారి తల్లిదండ్రులు నీరసించి పోయి ఉన్నారని రెస్క్యూ అధికారి తెలిపారు.

# ఎస్సారెస్పీకి పెరుగుతున్న వరదప్రవాహం

జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 563.60 అడుగులు ఉన్నది. డ్యామ్ నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 240.83 టీఎంసీలుగా ఉన్నది. సాగర్ కుడి కాలువకు 6,324 క్యూసెక్కులు.. ఎడమ కాలువకు 1418, ఎల్ఎల్‌బీసీ (ఏఆర్ఎంపీ)కి మరో 1800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మరో వైపు జూరాల ప్రియ దర్శిణి డ్యామ్‌కు సైతం వరద ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయానికి 2.90లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. ప్రస్తుతం జలాశయం నుంచి 2,66,192 వరదను దిగువకు వదులుతున్నారు. స్పిల్‌వే నుంచి 2,45,750 క్యూసెక్కులు, పవర్‌హౌస్ నుంచి 17,782 క్యూసెక్కులు విడుదలవుతున్నది. జలాశయం నీటిమట్టం 7.991 టీఎంసీలకు గాను ప్రస్తుతం 4.284 టీఎంసీల నిల్వ ఉన్నది.

# ట్రంప్ ప్రత్యర్థి కమలాహారిసే

ఆమె ప్రతినిధులు ఇంకా స్పందించలేదు. అయితే, ఆయనతో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేనని గతంలో కమలా హారిస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటికి ఆమె అభ్యర్థిత్వం ఖరారు కాకపోవడంతో ట్రంప్ దానిపై స్పందించలేదు. తాజాగా హారిస్ పోటీ ఖాయమవడంతో డిబేట్‌కు అంగీకరిస్తున్నట్లు మాజీ అధ్యక్షుడు పేర్కొన్నారు. కమలా హారిస్, ట్రంప్ మధ్య ముఖాముఖి చర్చ జరిగితే.. అది ఈ ఎన్నికల్లో అధ్యక్ష అభ్యర్థుల మధ్య జరగనున్న రెండో డిబేట్ కానుంది. జూన్‌లో బైడెన్, ట్రంప్ మధ్య తొలి డిబేట్ జరిగిన సంగతి తెలిసిందే. ఆ చర్చకు ప్రేక్షకులను అనుమతించలేదు. ఆ డిబేట్ తర్వాతే బైడెన్ అభ్యర్థిత్వంపై సొంత పార్టీ నేతల నుంచి వ్యతిరేకత మరింత తీవ్రమైంది. దీంతో అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలిగి కమలా హారిస్ పేరును ప్రతిపాదించారు.

## కమ్ముకున్న యుద్ధ మేఘాలు

సృష్టించనున్నట్టు తెలుస్తోంది. సైనిక స్థావరాలే కాకుండా సామాన్య పౌరులను లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ అంచనా వేసింది. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన దగ్గరి నుంచి ఇజ్రాయెల్ గాజాలో భీకర దాడులు చేస్తోంది. అప్పటినుంచి సరిహద్దులో హెజ్‌బొల్లాకు టెల్ అవీవ్ సేనలకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి.. "హెజ్‌బొల్లా మరిన్ని లక్ష్యాలపై గురిపెట్టొచ్చు. ఇజ్రాయెల్ లోపల దాడులు జరగొచ్చని మేం అంచనా వేస్తున్నాం. తన ప్రతిస్పందనను మిలిటరీ లక్ష్యాలకే పరిమితం చేయదు" అని ఇరాన్ హెచ్చరించింది. మరోపక్క, ఇప్పటికే ఇజ్రాయెల్ భూభాగం దిశగా లెబనాన్ పలు రాకెట్లను ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. టెహ్రాన్‌లో హమాస్ నేత ఇస్మాయిల్ హనియా హత్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ప్రత్యక్ష దాడికి ఇరాన్ అగ్రనేత అయతుల్లా అలీ ఖమేనీ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో మాట్లాడారు. దాడులు జరిగితే అండగా ఉంటామని భరోసానిచ్చారు. టెల్ అవీవ్‌కు అండగా ఉండేందుకు అమెరికా రంగంలోకి దిగింది. పశ్చిమాసియాకు యుద్ధ నౌకలు, ఫైటర్ జెట్లను పంపిస్తోంది. ఇక, ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అమెరికా దళాలు ఇజ్రాయెల్‌కు రక్షణగా నిలిచాయి. ఈ వరుస పరిణమాలతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే ఎయిరిండియా కూడా ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులను నిలిపివేసింది.

# పులువురు ఐఎఎస్‌ల బదిలీ

**- ఎస్సీ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా టికె శ్రీదేవి**

సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వాణిజ్య శాఖకు సంబంధించి అదనపు బాధ్యతలు అప్పగించారు. రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జాయింట్ సెక్రటరీగా హరీష్‌ను నియమించింది. ప్రస్తుతం ఈయన ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ సెక్రటరీగా ఉన్నారు. ఉదయ్ కుమార్‌ను మార్కెటింగ్ శాఖకు మార్చారు. ప్రియాంకను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ డిప్యూటీ సెక్రటరీగా మార్చారు. ఈమె ఇప్పటి వరకు సూర్యపేట అడిషనల్ కలెక్టర్‌గా ఉన్నారు. చంద్రశేఖర రెడ్డిని హాకా ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఆయన సహకార శాఖలో జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉన్నారు. శ్రీనివాస్ రెడ్డిని మార్క్‌ఫెడ్ ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఈయన వరంగల్ వాణిజ్య పన్నుల విభాగం కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## పెట్టుబడుల వేటలో..

వ్యాపార వేత్తలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. 5వ తేదీన న్యూయార్క్ కాగ్నిజెంట్ సీఈఓతో భేటీ కానున్నారు. 6న పెప్సికో, హెచ్‌సీఏ ఉన్నతాధికారులతో సమావేశంతో పాటు ఐటి సంస్థలతో భేటీ కానున్నారు. 7న చార్లెస్ స్కాబ్ హెడ్, మహాత్మా గాంధీ మెమోరియల్‌ను సందర్శించనున్నారు. 8వ తేదీన కాలిఫోర్నియాలో ట్రినెట్ సీఈఓ, ఆరమ్, ఆమ్ జెన్ సంస్థల ప్రతినిధులతో భేటీ కానున్నారు. 9న గూగుల్ సినియర్ ప్రతినిధులతో సమావేశం జరిగింది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియాకు సీఎం బృందం వెళ్లనుంది. 12న సియోల్‌లో యూయూ పార్మ, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ప్రతినిధులతో సమావేశం కానుంది. 13న హాన్ రివర్ ప్రాజెక్టుపై డిప్యూటీ మేయర్ జూ యంగ్ టాయ్‌తో భేటీ కానుంది. 14న హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. గడిచిన సారి విదేశాల పర్యటనతో నలబై వేల కోట్ల పెట్టుబడులను రేవంత్ తీసుకొచ్చారు. ఈ పది రోజుల పాటు పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొననున్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు ఉంటాయని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల రంగంలో ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పలు అంతర్జాతీయ సంస్థల ప్రధాన కార్యాలయాల్లో కంపెనీల అధిపతులతో సీఎం నేతృత్వంలోని బృందం సమావేశం కానుంది.

# ఆర్థికభారం, ఒత్తిడి.. ఢిల్లీలో సివిల్స్ విద్యార్థిని ఆత్మహత్య..

ఢిల్లీ (ప్రజా మంటలు): వరదల కారణంగా ఢిల్లీలో ముగ్గురు సివిల్స్ విద్యార్థుల మృతి సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ ఘటన తర్వాత విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఒక్కొక్కటిగా వెలుగులో వస్తున్నాయి. ఈ ప్రమాదానికి ముందు ఓ సివిల్స్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒత్తిడి, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో అంజలి మహారాష్ట్ర నుంచి 2022లో ఢిల్లీకి వచ్చింది. మూడు సార్లు పరీక్ష రాసినా మెరుగైన ఫలితాలు సాధించలేకపోయింది. దీంతో మానసిక ఒత్తిడికి లోనైంది. సూసైడ్ లేఖలో తన మరణానికి గల కారణాలు వివరించింది. "అమ్మ, నాన్న నన్ను క్షమించండి. నేను చాలా విసిగిపోయా. ఒత్తిడి నుంచి బయటకు రావడానికి ఎంతో ప్రయత్నించా. కానీ, నా వల్ల కాలేదు" అని బాధితురాలు పేర్కొంది. ప్పటివరకు అంజలి మూడు సార్లు పరీక్ష రాసింది. కానీ, క్లియర్ చేయలేకపోవడంతో తీవ్ర ఒత్తిడికి గురైంది. దీనికి తోడు నెల నెలా పెరుగుతున్న హాస్టల్ అద్దె భరించలేని ఆమె చివరకు ఆత్మహత్యకు పాల్పడినట్లు స్నేహితురాలు మీడియాకు వెల్లడించింది.

# హిట్ ఆండ్ రన్ ప్రమాదంలో యువకుడు దుర్మరణం

## గాంధీ మెట్రో స్టేషన్ వద్ద ఘటన - నిత్య అన్నదానాలతో వరస ప్రమాదాలు..



సికింద్రాబాద్, ఆగస్ట్ 03 ( ప్రజామంటలు ) : చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గాంధీ మెట్రో స్టేషన్ వద్ద జరిగిన హిట్ ఆండ్ రన్ ప్రమాదంలో ఓ గుర్తు తెలియని యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ఎస్.ఐ పి.కిషోర్ తెలిపిన వివరాల ప్రకారం...గాంధీ మెట్రో స్టేషన్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఓ గుర్తు తెలియని వాహనం రోడ్డుపై నడుస్తున్న గుర్తు తెలియని యువకుడు (వయస్సు దాదాపు 30-35 మధ్య)ని బలంగా ఢీ కొట్టడంతో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కొల్పొయాడు. ఢీకొట్టిన వాహనం ఆగకుండా అక్కడి నుంచి వేగంగా వెళ్ళిపోయింది. డెడ్ బాడీని గాంధీ మార్చురీకి తరలించిన పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చనిపోయిన యువకుడు ఈ ప్రాంతంలో యాచకుడని స్థానికులు పోలీసులకు తెలిపారు. మెట్రో స్టేషన్ సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. మారిన చట్టాలతో హిట్ ఆండ్ రన్ కేసుల్లో నిందితులకు కఠినంగా శిక్షలుంటాయని పోలీసులు తెలిపారు. రోడ్డుపై ప్రమాదం జరిగినప్పుడు ఖచ్చితంగా వాహనాలను ఆపి, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. నోటీస్ లతో పోయేది జైలు శిక్ష వరకు తెచ్చుకోవద్దన్నారు.

**ప్రమాదాలకు కారణమవుతున్న నిత్య అన్నదానాలు:**

ఇటీవల కాలంలో గాంధీ ఆసుపత్రి ఎదుట ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దాంతో సమీప ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వస్తున్న యాచకులు ఇక్కడే మూడు పూటలు బోజనం ప్యాకెట్లను తీసుకొని, ఇక్కడే నెలల తరబడిగా తిష్టవేసుకొని ఉంటున్నారు. అన్నదానాల నిర్వాహకులు కొందరు యూట్యూబ్ వీడియోలు, లైక్ ల కోసం, మరికొందరు అన్నదానాల పేర విరాళాలు సేకరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. నిత్యం అన్నదానాలతో గాంధీ ఎదుట యాచకులతో రద్దీగా మారుతోంది. అసలే ముషీరాబాద్ - సికింద్రాబాద్ ప్రధాన రహదారి కావడంతో ఈ దారిలో వాహనాల సంఖ్య భారీగానే ఉంటుంది. మరోవైపు గాంధీ మెట్రో స్టేషన్ కింద మెట్రోకు చెందిన పెద్ద డివైడర్ల పైనే జీవనం సాగిస్తున్న వారి సంఖ్య రోజురోజుకి పెరుగుతోంది. గాంధీ ఆసుపత్రిలో లోపల రోగులకు ప్రభుత్వం నిత్యం ఉచితంగా బోజనం పెడుతోంది. అలాగే వారి సహాయకులు, సందర్శకుల కోసం రూ5 బోజనం ఉంది. జీహెచ్ఎమ్సీ షెల్డర్ హొమ్ లో జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కేవలం రూ10 తో వసతి సౌకర్యంతో పాటు ఉచితంగా మూడు పూటలా బోజనం కూడ ఉంది. ఇవన్నీ ఉండగా గాంధీ ఎదుట అన్నదానాల అవసరం లేదని, జీహెచ్ఎమ్సీ అధికారులు, ట్రాఫిక్, సివిల్ పోలీసులు గతంలో ఎన్నోసార్లు అన్నదానాల నిర్వాహకులకు కౌన్సిలింగ్ నిర్వహించి, చెప్పినప్పటికీ వినకపోతుండటంతో ఈ ప్రాంతంలో రద్దీ, ప్రమాదాలు ఇంకా కొనసాగుతున్నాయి. మూడు నెలల్లో రెండు హిట్ ఆండ్ రన్ ప్రమాదాలు జరగ్గా, ఇందులో ఇద్దరు అమాయకులు బలి అయ్యారు. తరచుగా ఇక్కడ జరుగుతున్న ప్రమాదాల్లో ఎందరో గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైన అన్నదానాల నిర్వాహకులు గాంధీ మెట్రోస్టేషన్ సమీపంలో రోడ్లపై అన్నదానాలు నిర్వహించవద్దని చిలకలగూడ పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం

## మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల ఆగస్ట్ 03 (ప్రజామంటలు): తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం 36వార్డు లో అంగన్వాడీ కేంద్రంలో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.... అంగన్వాడీ కేంద్రాల్లో లభించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిడ్డ శారీరక, మానసిక వికాసానికి తల్లిపాలు దోహదపడతాయని అన్నారు. ప్రసవం జరిగిన జరిగిన అరగంట వ్యవధిలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. ముర్రుపాలు బిడ్డ వ్యాధినిరోధక శక్తి పెరుగుదలకు దోహదపడుతుందని ఆమె తెలిపారు. ఆరునెలల వరకు తల్లిపాలనే ఆహారంగా ఇస్తే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ మధు కుమార్, సూపర్ వైజర్ కవిత అంగని వాడి టీచర్లు ఎన్ ఎం సునంద, అంగని వాడి టీచర్లు జ్యోత్స్న, సౌజన్య, గాయత్రి, సంధ్యారాణి, సుజాత, భగవత్గీత, అరుణకుమారి, పవిత్ర, స్థానికులు, తల్లులు పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే హనియా హత్య

**- స్వల్పశ్రేణి రాకెట్.. ఏడు కిలోల వార్హెడ్తో దాడిచేశారు**

**- ఇరాన్ ఆరోపణ.. - ప్రతీకారం తప్పదని హెచ్చరిక**



టెహ్రాన్ ( ప్రజామంటలు ) : హమాస్ పొలిటికల్ చీఫ్ ఇస్మాయిల్ హనియా హత్యకు ఇజ్రాయెల్ స్వల్పశ్రేణి రాకెట్ను ఉపయోగించిందని ఇరాన్ ఆరోపించింది.ఆ రాకెట్కు ఏడు కిలోల వార్హెడ్ను అమర్చి.. హనియా బస చేసిన భవనంపై దాడి జరిపిందని వెల్లడించింది. ఈ ఆపరేషన్లో ఇజ్రాయెల్కు అమెరికా సహకరించిందని ఆరోపించింది. ఈ దాడి తీవ్ర విధ్వంసాన్ని సృష్టించిందని పేర్కొంది. అయితే.. ఆ ప్రదేశం ఎక్కడనేది మాత్రం వెల్లడించలేదు. హనియా గదిలో బాంబులు అమర్చి పేల్చివేసినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చిన వేళ.. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ ఈమేరకు ఓ వీడియో ప్రకటన విడుదల చేసింది.ఇరాన్ రాజధాని టెహ్రాన్లో ఆ దేశ నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న హనియా.. అదే నగరంలో హత్యకు గురైన విషయం తెలిసిందే. పథకం ప్రకారం ఇజ్రాయెల్ ఈ దాడి చేసినట్లు ఇరాన్ ఆరోపించింది. దీనికి సరైన సమయంలో, ప్రదేశంలో ప్రతీకారం తప్పదని హెచ్చరించింది. ఇజ్రాయెల్పై ప్రత్యక్ష దాడికి ఇరాన్ అగ్రనేత అయతుల్లా అలీ ఖమేనీ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో టెల్ అవీవ్కు అండగా ఉండేందుకు అమెరికా రంగంలోకి దిగింది. పశ్చిమాసియాకు యుద్ధ నౌకలు, ఫైటర్ జెట్లను పంపిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్లోనూ ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసిన వేళ.. ఇజ్రాయెల్కు రక్షణగా నిలిచింది.

## ఇంజనీరింగ్ సైబర్ సెక్యూరిటీలో

# గోల్డ్ మెడల్ సాధించిన త్రిషారెడ్డి

**ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురి దీవెనలు..**



భీమదేవరపల్లి ఆగస్టు 3 (ప్రజామంటలు) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం చంటయ్యపల్లి గ్రామానికి చెందిన మారెడ్డి త్రిషారెడ్డి బీ.టెక్ కంప్యూటర్ సైన్స్ సైబర్ సెక్యూరిటీ విభాగంలో బంగారు పతకాన్ని సాధించారు. చిన్నప్పటినుండి చదువులో రాణిస్తూ, మారుమూల గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించి, గోల్డ్ మెడల్ సాధించిన ఆడబిడ్డ త్రిషారెడ్డిని పలువురు అభినందనలతో ముంచెత్తుతున్నారు. త్రిషారెడ్డి తండ్రి సంపత్ రెడ్డి ముల్కనూర్ కో.ఆపరేటివ్ సొసైటీలో ఉద్యోగిగా, తల్లి కవిత వ్యవసాయ పనులు చూసుకుంటూ ఉంటారు. కూతురు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దీవించారు. హైదరాబాదులోని మేడ్చల్ సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 2024 బ్రాంచ్ టాపర్ గా నిలిచి, సీఎంఆర్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ డే లో గోల్డ్ మెడల్ అందుకున్నారు.

# సిద్దిపేట జిల్లాలో ప్రాజెక్టులు అడుంగటుతున్నాయి


**- మిడ్మానేరు నుంచి నీటిని పంపింగ్ చేయండి**

**- మంత్రి ఉత్తమ్కుమార్కు హరీశ్ లేఖ**

హైదరాబాద్ (ప్రజా మంటలు): సిద్దిపేట జిల్లాలోని ప్రాజెక్టులు అడుగంటిపోతున్నాయని, జలాశయాల్లో నీళ్లు లేక, వర్షాలు రాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీశ్రావు అన్నారు. పంటలు వేయాలా? వద్దా అనే అయోమయంలో రైతులు ఉన్నారని చెప్పారు. మిడ్మానేరు నుంచి నీటిని పంపింగ్ చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది ఆగస్టులో ఆయా జలాశయాల్లో నీరు నిల్వ ఉన్నదని పేర్కొన్నారు. 'సిద్దిపేట జిల్లాలోని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్లు పూర్తిగా నీళ్లు లేక రిజర్వాయర్లు అడుగంటి పోయే పరిస్థితికి చేరుకున్నాయి. గత సంవత్సరం ఇదే ఆగస్టు నెలలో అనంతగిరి రిజర్వాయర్లో 3.32 టీఎంసీల నీళ్లు ఉంటే ప్రస్తుతం 0.75 టీఎంసీలు, రంగనాయక సాగర్లో 2.38 టీఎంసీలకుగాను ప్రస్తుతం 0.67 టీఎంసీలు, మల్లన్నసాగర్లో 18 టీఎంసీలకుగాను ప్రస్తుతం 8.5 టీఎంసీలు, కొండ పోచమ్మ సాగర్లో 10 టీఎంసీలకుగాను ప్రస్తుతం 4.5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఒకవైపు రిజర్వాయర్లలో నీళ్లు లేక, మరోవైపు వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పంటలు వేయాలా వద్దా అనే అయోమయంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే జిల్లాల పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గి పోయింది.

# పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపి

## శాంతిని నెలకొల్పాలి



జనగామ ఆగస్ట్ 03 (ప్రజామంటలు): మెరికా సామ్రాజ్యవాదం అండతో పాలస్తినా పై చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని ఆపాలని సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా జనగామ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నెహ్రూ పార్కు వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి మాట్లాడుతూ.... పాలస్తీనా దేశాన్ని ఆక్రమించుకోవడానికి దురాక్రమణ పద్ధతిలో ఇజ్రాయిల్ అమెరికా సామ్రాజ్యవాద అండతో పాలస్తీనా పై అక్రమంగా యుద్ధం చేయడం వలన పాలస్తీనాలో పౌరులు చిన్న పిల్లలు చనిపోవడమే కాకుండా పెద్ద ఎత్తున ఆస్తులు ధ్వంసమై పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందన్నారు. ఈ మారన హెూమాన్ని అంతర్జాతీయ సంస్థ చొరవ తీసుకొని యుద్ధాన్ని ఆపాలని అదేవిధంగా భారత ప్రభుత్వం కూడా పాలస్తినా కు మద్దతుగా మద్దతుగా నిలబడాలని ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని ఖండించాలని ఈ సందర్భంగా కోరారు. శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలి తప్ప యుద్ధం చేయడం వలన పెద్ద ఎత్తున ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరుగుతుంది ఈ ప్రభావం ప్రపంచ దేశాలపై కూడా పడుతుందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదులు తయారుచేసిన ఆయుధాలను అమ్ముకోవడానికి దేశాల మధ్య యుద్ధాలు సృష్టిస్తూ మారణ హెూమానికి పాల్పడుతుందని, అమెరికా సామ్రాజ్యవాదం ప్రజాస్వామ్యవాదులు అమెరికా దుర్మార్గాన్ని ఎండగట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి నాయకులు వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, రామావత్, మీట్యనాయక్, అజ్మీర సురేష్ ,పల్లెర్ల లలిత, కొండ వరలక్ష్మి, తాండ్ర ఆనందం, గుండెల్ని రాజు, కూరాకుల శ్రీను, ఎండి మైబెల్లి, చిధిరాల ఉపేందర్, పాము శ్రీకాంత్, సుమ, అరవింద్ పాల్గొన్నారు.

# ఎన్నాళ్ళీ హామీలు అమలు జరిగేది ఎన్నడు

**ఇండ్ల స్థలాలు సాధించేవరకు ఉద్యమాన్ని ఆపేది లేదు**

**మద్దతు పలికిన బిజెపి, సిపిఐ, సిపిఎం, భారత్ సురక్ష సమితి నాయకులు**







జగిత్యాల ఆగస్టు 3( ప్రజా మంటలు) జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం ప్రజా ప్రతినిధులు హామీలు ఇవ్వడమే తప్ప అమలు జరిగేది ఎన్నడు అని జర్నలిస్టు నాయకులు వాపోయారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం గత మూడు దశాబ్దాలుగా ఇదిగో అదిగో అంటూ రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకున్నారు తప్ప శుష్క వాగ్దానాలు శూన్య హస్తాలే మిగిలాయని వారు అన్నారు. జిల్లా కేంద్రంలో గత నాలుగు రోజులుగా ఇండ్ల స్థలాల కోసం వినతి పత్రాల ప్రక్రియ కొనసాగించారు. తమకు రాజ్యాంగం ఇచ్చిన హక్కుల గూర్చి రాజకీయ నాయకులకు జ్ఞానోదయం కలిగించాలని వేడుకుంటూ తొలిరోజు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రంతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.కాగా శనివారం ప్రత్యక్ష కార్యాచరణకు దిగి ఆర్డీవో కార్యాలయం ముందు నిరవధిక దీక్షలు ప్రారంభించారు .దీక్షలో పాల్గొన్న పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూపులే తప్ప కార్యాచరణకు ముందుకు వచ్చిన నాయకులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల విషయంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తలుగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం పరిష్కరించే దిశలో తాము విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు తమకున్న ఏకైక సమస్యను పరిష్కరించ లేక ముఖం చాటేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇండ్ల స్థలాల సాధన కోసం చేస్తున్న ఈ దీక్షలు ఇండ్ల స్థలాలు సాధించేవరకు తమ ఉద్యమాన్ని ఆపేది లేదని తెగేసి చెప్పారు. ఇదిలా ఉండగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి, బిజెపి పూర్వ పట్టణ అధ్యక్షుడు అంకారి సుధాకర్, మాజీ కౌన్సిలర్ సీపల్లి రవీందర్, లింగంపేట శ్రీనివాస్, కిషోర్ సింగ్ ,భారత్ సురక్ష సమితి నాయకులు ఏసిఎస్ రాజు, మరియు సిపిఐ ,సిపిఎం నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి జర్నలిస్టులకు మద్దతు పలికి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తాము జర్నలిస్టుల వెంటనే ఉంటామని హామీ ఇచ్చారు.

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.
mantalukathalu@gmail.com

-ఎడిటర్

# బహుముఖ ప్రజ్ఞాశాలి రొట్టె విశ్వనాథశాస్త్రి

## ఆగస్టు 4 - విశ్వనాథశాస్త్రి వర్ధంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

తెలంగాణ ప్రాంతంలో అక్కడక్కడా, అప్పుడప్పుడూ, సాహిత్యపు గుబాళింపులే తప్ప, సాంస్కృతిక వికాసం అంతగా లేని రోజుల్లో, జనసామాన్యానికి గ్రామీణ ప్రజానీకానికి, జానపద కళారూపాలు ప్రధాన వినోద సాధనాలుగా ఉన్న కాలంలో, దృశ్య కావ్యం పరంపరకు మెరుగులుదిద్ది, సాంప్రదాయ నాటక రంగానికి వెలుగుబాట చూపిన వైతాళికులు, ధర్మపురి క్షేత్రానికి చెందిన రొట్టె విశ్వనాథ శాస్త్రి...

రంగస్థల నటునిగా, ప్రయోక్తగా, దర్శకుడిగా, రచయితగా, కవిగా, పౌరాణిక, సాంఘిక సేవా తత్పరునిగా, దివంగత భారత ప్రధాని పాముల పర్తి వెంకట నరసింహారావుకు అత్యంత అంతరంగికుడిగా, రాష్ట్రపతితో కూడి పలువురు ముఖ్యమంత్రులు, శృంగేరి తది తర పీఠాధిపతులు, ఇతర ప్రముఖులచే సన్మానితులై, లబ్ద ప్రతిష్టులు అయినారు శాస్త్రి. సుప్రసిద్ధ, పౌరాణికులు తెలంగాణలో శిష్య పరంపరను కలిగి, సాంప్రదాయ శ్రీ నర సింహపీఠ నిర్వాహకులైన రొట్టె చంద్రశేఖర శాస్త్రి, పరమపావనమైన యమునమ్ములను తొలి సంతానంగా 1936 మార్చి 17న ధర్మపురిలో జన్మించారు విశ్వనాథుడు. తెలంగాణలో మొట్ట మొదటిదై, 85 వసంతాలు పూర్తి చేసుకున్న ధర్మపురి 'శ్రీ లక్ష్మీ నరసింహ నాట్య మండలి వ్యవస్థాపకులలో ఒకరై, కాకర్ల లక్ష్మీకాంత శాస్త్రి, సంగనభట్ల మాణిక్య శాస్త్రిలతో కూడిన పౌరాణిక త్రయంలో ఒకరైన, తండ్రి చంద్రశేఖర శాస్త్రి నుండి, అనువంశిక కళాత్మకతను సంతరించుకుని, తన 14వ యేట ముఖానికి రంగు పులుముకుని 'లవకుశ', 'భక్త ప్రహ్లాద', 'శ్రీ కృష్ణ తులాభారం', 'చింతామణి', 'వీర కాపయ', 'వీర పాండ్య కట్ట బొమ్మన' ఒక్కటే మిటి వందలాది నాటకాలలో 'శ్రీకృష్ణుడు', ''దుర్యోధనుడు', 'గయుడు', 'బిల్వ మంగళుడు' తదితర పాత్రలకు ఆయన జీవం పోశారు. 1959లో కృష్ణశాస్త్రి నటనకు మంత్ర ముగ్ధులైన పి.వి. నరసింహారావు, విశ్వనాథ శాస్త్రిని 'నటరత్న' బిరుదుతో సన్మా నించారు. శృంగేరీ శారదా పీఠాధిపతి పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామిచే ఉత్తమ పౌరాణికులుగా సన్మానం పొందారు. కుర్తాళం పీఠాధిపతిచే 'వైదిక ఆగమాలంకార బిరుదు పొందారు. 1995లో ఢిల్లీలో ఆగమశాస్త్రం అంశంపై ప్రసంగించి శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీచే సన్మానితులు అయినారు. 1999 మార్చి 18న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవీంద్రభారతిలో శాస్త్రిని సన్మానించారు. 1968 లో దివాకర్ల వెంకటావ ధాని శాస్త్రిని 'అపర పీసపాటి' బిరుదాంచితుల గావించారు. ఈలపాట రఘురామయ్య, విశ్వనాథ శాస్త్రిచే, పౌరాణిక పద్యాలు చదివించుకుని సన్మానించారు. ఆంధ్రనాటక అకాడమీ నాటి కార్యదర్శి ఏ. ఆర్. కృష్ణ, విశ్వనాథ శాస్త్రి పద్య పఠన నైపుణ్యాన్ని కొనియాడారు. 2007లో తెలుగు నాటకరంగ దినోత్సవ సందర్భంగా, కరీంనగర్ కలెక్టర్ చే వృద్ధ కళాకారునిగా సన్మానించ బడినారు.

1963లో ఆంధ్రప్రభ అనంతరం 'సారస్వత జ్యోతి' 'జ యంతి', 'గౌతమి' దేవాదాయ శాఖ వారి 'ఆ రాధన' పత్రికలకు పలు అంశాలపై వ్యాసాలు రాశారు. నాటి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ముదుగంటి రాంగోపాల్ రెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్ళి, రాష్ట్రపతి భవన్లో నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, దేశ ప్రథమ పౌరుని కోరికపై, శ్రీకృష్ణ రాయబారం లోని పద్యాలను రాగ, శ్రావ్య యుతంగా గానం చేసి ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానంగా, కృష్ణుడు రాయబారిగా చూపిన సామ దాన భేద దండోపాయాలను వివరించగా, రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ మంత్ర ముగ్ధులై, తమకు చేసిన సన్మానాన్ని, అభినందించిన



సంఘటనను, ఆజన్మాంతం గుర్తుంచు కుంటామని విశ్వనాథ శాస్త్రి చెపుతుండే వారు. 2020 ఆగస్టు 4న ఆయన ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

కవిగా, పండితునిగా, రచయితగా, పౌరాణిక నటునిగా, పౌరాణికునిగా, దర్శకుడిగా, ఎందరో నటులను, మరెందరో భాషా పండితులను తీర్చిదిద్దిన, సంస్కృతాంధ్ర ఓరియెంటల్ సాయం డిగ్రీ కళాశాల శాశ్వత భవన నిర్మాణానికి, తమ సన్నిహితులైన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తోడ్పాటుతో కృషి చేసిన, దివంగత ప్రధాని పి.వి.సన్నిహితుల సమ కాలికులు, శ్రీ నృసింహ గురు పీఠ నిర్వాహకులు, పౌరాణికులు, రాష్ట్ర ప్రభుత్వ సన్మానితులు, ప్రముఖ పండితులు ధర్మపురి వాస్తవ్యులు రొట్టె విశ్వనాథ శాస్త్రి మృతి ధర్మపురికే గాక, తెలంగాణకు తీరని లోటు.

## నాకు తెలిసిన బి.ఎస్ రాములు

అతనొక సరికొత్త సామాజిక తత్వవేత్త
సాహిత్యంలో చాలా ముందు జాగ్రత్త
పుస్తకాల రచన పట్ల మక్కువ ఎక్కువ
విద్యావేత్త అయినా చాలా అణుకువ

ఈ కాలపు జ్యోతిబా పూలే బి.ఎస్. రాములు
అందుకే అతను అంటే అందరికీ గుబులు
రచయితలకు అతను ఒక అరిస్టాటిలు
విద్యావేత్తలందరూ అతని విద్యార్థులు

"ఉద్యోగం వచ్చిన కొత్తలో" తో పరిచయం
"కాలం తెచ్చిన మార్పులు" తో జ్ఞానోదయం
"కథల బడి" లో చూసా అతని హృదయం
"బతుకు పోరు" లో అర్థమయింది తన ధ్యేయం

అన్ని వాదాలను అవగతం చేసుకున్న వారధి
మానవతా వాదానికి అతను ఒక సారధి
మొదట్లో అతను అతివాది తరువాత మితవాది
అతను తెలంగాణకు లభించిన మరో దాశరథి

అతను తెలంగాణ సాహిత్యపు అతిపెద్ద గని
బహుజన వాదుల గుండెల యొక్క ప్రతిధ్వని
దళిత సాహిత్య చరిత్రకు అతను ఒక గొప్ప ముని
అందుకే అతనికి నేను ఒక పెద్ద అభిమానిని

( సామాజిక తత్వవేత్త బి.ఎస్ రాములు 75 వ జన్మదిన సందర్భంగా)

రచనజి
కొండ మురళి,
రచయిత, కవి

# హిమాచల్‌లో కుంభవృష్టి

## - ఒక్క ఇల్లు తప్పా గ్రామాన్ని తుడిచిపెట్టిన వరద

సిమ్లా (ప్రజామంటలు):



హిమాచల్ ప్రదేశ్‌లో కుంభ వృష్టి కారణంగా మెరుపు వరదలు పోటెత్తడంతో.. సిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలోని సమేజ్ ఖాడ్ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో ఒక్క ఇల్లు తప్ప అంతా ధ్వంసమైంది. ఆ దుర్ఘటన నుంచి బయటపడిన అనితాదేవీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ తమ భయానక అనుభవాన్ని పంచుకున్నారు. ఆ విలయం సంభవించినప్పుడు మేమంతా నిద్రలో ఉన్నాం. ఒక్కసారిగా వినిపించిన పెద్దశబ్దంతో మా ఇల్లు దద్దరిల్లింది. ఏం జరిగిందో చూసేందుకు మేం బయటకువచ్చాం. తర్వాత చూస్తే అంతా నీరే. ఊరంతా కొట్టుకు పోయింది. అది చూసి మేం వణికిపోయాం. భయంతో మేమంతా భగవతి కాళీమాతా ఆలయం వద్దకు పారిపోయి, తల దాచుకున్నాం. ఈ వినాశనంలో మా ఇల్లు ఒక్కటే మిగిలింది. నా కళ్ల ముందే అంతా కొట్టుకుపోయింది. ఇప్పుడు ఇక్కడ ఎలా, ఎవరితో ఉండాలో తెలియదని అనిత తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. అదే గ్రామానికి చెందిన బఖ్షి రామ్‌కు ఈ విలయం తీరనినష్టాన్ని మిగిల్చింది. ఆమె 14 మంది కుటుంబసభ్యులను కోల్పోయింది. వారంతా ఈ వరదల్లో కొట్టుకుపోయారు. తెల్లవారుజామున నాకు ఈ విషయం తెలిసింది. నేనప్పుడు రాంపూర్‌లో ఉండటంతో ప్రాణాలతో ఉన్నాను. వెంటనే నేను ఇంటికి వచ్చి చూస్తే ఏమీ మిగల్లేదని చెప్పారు. తనవాళ్లు ఎవరైనా సజీవంగా ఉంటారేమోనని, ఆమె వెతుకుతున్న తీరుతో అక్కడున్నవారి కళ్లు చెమర్చుతున్నాయి. గల్లంతైన వారికోసం ముమ్మర గాలింపుచర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. వారి జాడను కనిపెట్టేందుకు డ్రోన్లను సైతం మోహరించినట్లు చెప్పారు. ఇప్పటివరకు 8 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. 50 మందికి పైగా గ్రామస్థుల ఆచూకీ తెలియాల్సిఉంది. డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఉన్నతాధికారి డీసీ రాణా మాట్లాడుతూ.. 60కి పైగా ఇళ్లు కొట్టుకుపోయాయని తెలిపారు. సమేజ్ ఖాడ్ నుంచి రాకపోకలు సాగించే రోడ్డు మొత్తం ధ్వంసమైందని, పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇదిలాఉంటే.. ఉత్తరాదిని వరుణుడు వణికిస్తున్నాడు. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌కు చేరుకొనే మార్గంలో యాత్రికులు చిక్కుకుపోవడంతో వారిని ఆదుకొనే చర్యల్లో భారత వాయుసేన హెలికాప్టర్లు కూడా పాల్గొంటున్నాయి. ప్రస్తుతానికి యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. దెబ్బతిన్న మార్గాన్ని పునరుద్ధరించేవరకు యాత్రికులు నిరీక్షించాలని జిల్లా యంత్రాంగం సూచించింది.

# వైద్యం, సంగీతంలో అద్వితీయ ప్రతిభ

## బహుముఖ ప్రతిభాశాలి పినాకపాణి

శ్రీకాకుళం,ఆగస్ట్3 (ప్రజామంటలు):



పద్మభూషణ్ డాక్టర్ శ్రీపాద పినాకపాణి... ఈ పేరు వినగానే మనకు ఓ ప్రఖ్యాత వైద్యుడే కాకుండా ఒక కర్ణాటక సంగీత విద్వాంసుడు జ్ఞాపకానికి వస్తారు.. వృత్తి పరంగా వైద్యుడిగా ఆ విభాగంలో ప్రతిభ కనబరచడమే కాకుండా సంగీతంలోనూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఇంతటి మహనీయుడు శ్రీకాకుళం జిల్లా వారు కావడం గర్వకారణం. శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం ప్రియాగ్రహారంలో శ్రీపాద కామేశ్వర రావు, జోగమ్మ దంపతులకు 1913 ఆగస్టు 3న జన్మించారు.పినాకపాణి 11వ ఏట వరకు ప్రియాగ్రహారంలో ప్రాథమిక విద్య, విజయనగరంలో ప్రాథమికోన్నత విద్యనభ్యసించారు. 1939లో ఆంధ్రా మెడికల్ (విశాఖ) కళాశాలలో ఎంబీబీఎస్, 1945లో జనరల్ మెడిసన్‌లో ఎండీ పూర్తి చేశారు. కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా, సూపరింటెండెంట్‌గా పని చేసి 1968లో ఉద్యోగ విరమణ పొంది... ఆ జిల్లాలోనే స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. రాజమండ్రికి చెందిన లక్ష్మణరావు వద్ద తొలి సంగీత పాఠాలు నేరుకున్న పినాకపాణి వయోలిన్ విద్వాంసులు ద్వారం వెంకటస్వామి వద్ద శిష్యరికం చేశారు. 1984లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది. 99వ జన్మదినం నాడు 'జ్ఞానవిద్యా వారధి' బిరుదుతో టీటీడీ సత్కరించింది. శ్రీపాద తనకు లభించిన స్వర్ణ పతకాలను కరిగించి భద్రాచలం సీతమ్మకు వడ్డాణం చేయించి సమర్పించారు. పాణినీయం, ప్రవృత్తి, స్వర రామమ్, అభ్యాసమ్, 'నా సంగీత యాత్ర' అనే రచనలు చేశారు. 2013 మార్చి 11న 99 ఏళ్ల వయసులో శ్వాసకోస వ్యాధితో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. డాక్టరూ, సంగీత జ్ఞాని అయిన కీర్తిశేషులు శ్రీపాద పినాకపాణి గారు తృప్తిగా నిండు నూరేళ్ళు జీవించినట్టే భావించాలి. ఎందుకంటే వృత్తిలో తృప్తి లేనిదే పరుల బాగు కోసం వైద్యసేవ చేయడం కష్టం కనుక. ప్రవృత్తిగా సంగీత విద్య నభ్యసించి పదిమందికి నేర్పడంలోనూ ఎంతో తృప్తి ఉంది కనుక. రోగాలు మాపేవి రాగాలు అని ఆయన ద్వారా తెలుసుకున్న వారంతా ఎప్పుడో ఒకప్పుడు ఆయన్ని రెండు చేతులా నమస్కరించి తృప్తి పొందే ఉంటారు. తృప్తిగా బతక నిచ్చేది మంచి నీరు కాబట్టి ఆయన వల్ల బతికి బట్ట కట్టిన ఉత్తరాది వారొకాయన పినాకపాణి అంటే 'పీనేకా పానీ' అని తృప్తిగా చమత్కరించారు.

# సమగ్ర వ్యవసాయ ప్రణాళికలు ముఖ్యం !

రుణమాఫీ యావత్తు ప్రక్రియ పంద్రాగస్ట్ నాటికి పూర్తవుతుందని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలో ఇక రైతులకు ఏం చేస్తే మంచిదో ఆలోచన చేయాలి. అదేపనిగా రుణమాఫీలు లేకుండా వ్యవసాయాన్ని పరిశ్రమగా చేయగలగాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. పెరుగుతున్న పప్పులు, బియ్యం, ఉల్లిగడ్డలు, అల్లం వెల్లుల్లి ధరలను దృష్టిలో పెట్టుకుని, ఆ పంటలను ప్రోత్సహించాలి. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటుల ఎక్కడెక్కడ పండుతాయో ప్రణాళికలు సిద్ధం చేసి, రైతులు ఆయా పంటలు పండిచేలా చేయాలి. భూసార పరీక్షలు జరిపించి, సేంద్రియ ఎరువులను సిద్ధంచేసి రైతులకు అందుబాటులోకి తేవాలి. దీంతో వారు కూడా ఆయా పంటలు వేయడానికి సిద్ధం అవుతారు. అవసరమైతే రైతులకు పంటలపై అవగాహనా శిబిరాలు నిర్వహించాలి. ఇలా చేయడం వల్ల ఆహారా ధాన్యాల కొరతను అధిగమిస్తాం. రైతులకు కూడా పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కుతాయన్న భరోసా కలుగుతుంది. నిజానికి దేశవ్యాప్తంగా ఇలాంటి ప్రణాళిక రావాలి. కనీసం తెలుగు రాష్ట్రాల్లో అయినా ఇలాంటి ప్రణాళికలు వస్తే దేశానికి ఆదర్శంగా ఉంటుంది. వ్యవసాయం బాగుపడాలంటే కొంతవరకు రైతులను ఆదుకోవాల్సిందే. వారికి అండగా నిలవాల్సిందే. అన్నింటికి మించి వ్యవసాయ పరంగా అన్ని రకాల సాయం అందించాల్సిందే. ఇదే సందర్భంలో వారు స్వయం సమృద్ధి సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ప్రధానంగా వారు ఏ పంటలు వేయాలో ప్రభుత్వమే సూచించాలి. అలాగే పండించిన పంటలకు మద్దతు ధరలను ఇచ్చి కొనుగోలు చేయడంవల్ల సగం సమస్యలు తీరుతాయి. ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడం, వరదలు, అకాల వర్షాల వంటి సమయాల్లో బీమా వర్తించేలా సమగ్ర బీమా పథకం ప్రవేశపెట్టి ఆదుకోవాల్సి ఉంది. మార్కోట్లో దోపిడీని ఆరికట్టాలి. ఇవన్నీ సమయా నుకూలంగా జరిగితే రైతులకు అంతకుమించిన సాయం అక్కర్లేదు. కానీ ఇవన్నీ పక్న పెట్టి రైతులకు ఏం చేయాలో అది చేయకుండా ప్రకటనలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వీలైతే వడ్డీలేని రుణాలకు అవకాశం ఇవ్వాలి. సహకార వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వారికి అండగా నిలవాలి. ఇవన్నీ పక్కన పెట్టి ఎన్నికల సమయంలో తాయిలాలు ప్రకటించడం జరుగుతోంది. నిజానికి రుణమాఫీ అవసరం లేని విధంగా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడాలి. ఉచిత విద్యుత్ పాటు, రుణమాఫీలు లేని విధానాలు రావాలి. ఈ క్రమంలో ఉచిత విద్యుత్ అన్నది కూడా సమీక్షించాలి. ఎలాంటి రైతులకు ఇవ్వాలి...ఎంతవరకు ఇవ్వాలన్నది కూడా ముఖ్యమే. దీంతో విద్యుత్ ఆడిటింగ్ జరగాలి. వ్యవసాయం పంపుసెట్లకు ఇస్తున్న విద్యుత్‌లో ఎలాంటి పంటలు వేస్తున్నారో చూడాలి. దానికి లెక్కాపత్రం ఉండాలి. లేకుంటే దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. ఇదే సందర్భంలో వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగింపు ద్వారా విద్యుత్ ఆడిటింగ్ ప్రక్రియను చేపట్టాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న రైతు..ఏ పంపట పండిస్తున్నాడో లెక్కలు వేయాలి. విద్యుత్ ఉచితమే అయినా ఆడిట్ జరగాల్సిందే. ఏ రైతు ఎంత విద్యుత్ వాడుతున్నాడో తెలియాలి. అలాగే ఎంత విద్యుత్ ఖర్చవుతుందో తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. విద్యుత్ పేరుతో ఇతరత్రా పనులకు విద్యుత్ వినియోగిస్తున్నారా అన్నది కూడా తెలుసు కోవాలి. విద్యుత్ అక్రమాలు జరగకుండా చూసుకోవాల్సిందే. ఉచిత విద్యుత్‌ను కేవలం వ్యవసాయానికే వాడాలి. ఇందులో కూడా పారదర్శకత రావాలి. దీంతో పాటు ఒక్కో రైతుకు ఎంత భూమి ఉంది..ఏయే పంటలు వేస్తున్నారన్నది ఆరా తీయాలి. నిజంగానే ఉచిత విద్యుత్ సద్వినియోగం అవుతుందా లేదా అన్నది కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. ఏ పథకం కూడా దుబారా కారాదు. ఇలా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఈ ఉచిత విద్యుత్ ఖర్చులో ప్రజల భాగస్వామ్యం ఉంది. మీటర్ల విషయంలో రైతుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మీటర్లు బిగించినా ఉచిత విద్యుత్ కొనసాగుతుందనిప్రభుత్వం భరోసా ఇవ్వాలి. ఒకవేళ దీనిని నిలిపివేస్తే అప్పుడు ఆందోళనలు చేయాలి. నిజానికి మీటర్లు బిగించి రైతులకు అకౌంటబులిటీ విధించాల్సిందే. వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగిస్తే జరిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలి. ఏ రాష్ట్రం అయినా పారదర్శక విధానాలు అవలంబిం చాలి. రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణాలు, వాటికి అవసరమయ్యే విద్యుత్ వంటి విషయాల్లో నిజాయితీ ఉండాలి. ఓ అవగాహన ఉండాలి. ప్రాజెక్టుల పనులు వేగంగా సాగుతున్న నేపథ్యం లో విద్యుత్ ప్లాంట్ల పనులు అదేస్థాయిలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఇరు తెలుగు రాష్ట్రాలపై ఉంది. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా నిర్మాణ పనుల్లో వేగం పెంచాల్సి ఉంది. రైతులకు ఏంకావాలో వారినే అడగాలి. ఎలాంటి సాయం కవాలో వారినుంచే సమాచారం తీసుకోవాలి. వ్యవసాయరంగం బలోపేతానికి ఇలాంటి చర్యలు దోహదపడతాయి. వాటినే అమలు చేస్తే వారు ఆనందిస్తారు. విత్తనాలు మొదలు, ఎరువులు, నీటి లభ్యత, పంటలు తదితర అంశాల సమచారమంతా ఎప్పటికప్పుడు రైతులకు చేరవేయాలి. అన్‌ఇనంటికి మించి అవసరమైన పంటలు వేసేలా రైతులను సిద్ధం చేయాలి. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేసేలా మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఇలా సమగ్ర వ్యవసాయ విధానాలను రాష్ట్రాలు అమలు చేస్తే వ్యవసాయ సంక్షోభాలు రావు.





# నకిలీ నోట్లు చలామణి చేస్తున్న ఆరుగురు సభ్యులు గల ముఠా అరెస్ట్..

**7 లక్షల నకిలీ నోట్లు, ఒక కారు, ఒక బైక్, 6 సెల్ ఫోన్లు,రూ. 5050 నగదు స్వాధీనం**

జగిత్యాల ఆగస్ట్ 03 (ప్రజామంటలు): నకిలీ నోట్లు చలామణి చేస్తూ జల్సా లకు అలవాటు పడ్డ ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మెట్పల్లి డిఎస్పి ఉమామహేశ్వర రావు తెలిపారు. జగిత్యాల జిల్లా తాళ్ల ధర్మారం కు చెందిన సంజీవ్, జగిత్యాల పట్టణానికి చెందిన శివకుమార్, నిర్మల్ జిల్లాకు చెందిన కిషన్, గంగారాం, మల్లయ్య, అశోక్ అనే ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకొన్నారు.

# జనగామ జిల్లా సోషల్ మీడియా ముఖ్య కార్యకర్తల సమావేశం



**జనగామ ఆగస్ట్ 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా సోషల్ మీడియా ముఖ్య కార్యకర్తల సమావేశం ఈనెల 4న ఏఐసీసీ సోషల్ మీడియా, స్టేట్ కోఆర్డినేటర్ నవీన్ పెట్టెం ఇచ్చిన సూచనల మేరకు సోషల్ మీడియా జనగామ, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి నియోజక వర్గ,మండల, డివిజన్ స్థాయికన్వీనర్, కోఆర్డినేటర్ల సమావేశం మధ్యాహ్నం 2.00 గం జూబ్లీ గార్డెన్స్ లో నిర్వహించబడుతుందని, ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి సింగపురం ఇందిరా పాల్గొంటారని జనగామ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ దాసరి క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు.



జనగామ జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ అధికారిగా నియమితులయిన బి. శ్రీధర్ రావు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



# మృతుని కుటుంబానికి గుడాల శ్రీనివాస్ ఆర్థిక సాయం

మహాదేవపూర్ ఆగస్ట్ 03 (ప్రజామంటలు): మండలంలోని బొమ్మాపూర్ ఎస్సీ కాలనీకి చెందిన రఘువరన్ అనే బాలుడు తేలుకాటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న సమాజ సేవకుడు గుడాల శ్రీనివాస్ బాలుని తాతగారైన పాగే రాజయ్య ను పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. గుడాల శ్రీనివాస్ వెంట యువజన కాంగ్రెస్ నాయకుడు పుప్పిరెడ్డి, పృధ్వి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ




జగిత్యాల ఆగస్ట్ 03 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అంగరంగ వైభవంగా ఫ్రెషర్స్ పార్టీని ఏర్పాటు చేశారు. స్థానిక వాసవి గార్డెన్స్ లో జరిగిన ఈ సమావేశంలో కళాశాల కరెస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్ అధ్యక్షత వహించారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రారంభో పన్యాసం చేసిన ఆయన ఈ దేశ ప్రగతి ప్రతిభ పాటవాలు కలిగిన యువత పైననే ఆధారపడి ఉన్నదని చెప్పారు., విద్యార్థులు తమకు ఒక సంకల్పాన్ని నిర్దేశించుకుని దానిని సాధించుటకు నిరంతరం కృషి చేయాలని ఆకాక్షించారు. ఈ దేశానికి ఆశాజ్యోతులైన అయిన విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో నైపుణ్యం సాధిస్తూ ముందుకు సాగాలని అన్నారు. 2023–24 సంవత్సరంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను సముచిత రీతిన సత్కరించారు. ఐఐటి మరియు నీట్ లో ర్యాంకులు సాధించిన వారిని అభినందించారు. ఈ కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి నేరేళ్ల మల్లేశం గౌడ్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని తల్లిదండ్రుల అభిరుచుల మేరకు విద్యార్థులు ఎదగాలని ఆశీర్వదించారు. మరియు విద్యార్థులకు దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో బాల బాలికల సాంస్కృతిక కార్య క్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి. సీనియర్ విద్యార్థులు మాట్లాడుతూ జూనియర్ విద్యార్థులు వారి వారి కోర్సులలో ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి ర్యాంకులు సాధించాలని భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు మరియు ఆఫీస్ సిబ్బంది మరియు అన్ని తరగతుల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఎంతగానో విజయవంతం చేసినారు.

# జనగామ 28 వార్డులో ట్రాఫిక్ సమస్యలు



జనగామ ఆగస్ట్ 03 (ప్రజామంటలు): జనగామ జిల్లా కేంద్రంలో రోజు రోజుకు ట్రాఫిక్ ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు ప్రజలు జనగామకు చుట్టూ పక్కన గ్రామాలలో నుండి ప్రజలు వర్తకం, ఇతరత్రా కారణంగా వస్తూపోతూ ఉంటారు. ఈ తరుణంలో 28వ వార్డులో ఉప్పలమ్మ టెంపుల్ దాటాక పాదరక్షక వారితో పాటు వాహనా దారులకు ఇబ్బందులు గురిఅవుతున్నారు. ఇక్కడ కాల్వ దగ్గరలో రైల్వే కాంపౌండ్ వాల్ గత సంవత్సరంలో కూలిన సంఘటన చోటుచేసుకుంటున్నాయి. మెయిన్ రోడ్డు మీద కూలిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతున్న పట్టించుకున్న నాదుడే లేకుండా పోయింది... మున్సిపల్ సిబ్బంది చొరవ తీసుకొని వెంటనే సరిచేసి ఇబ్బందులు లేకుండ చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మార్పీఎస్ సంబరాలు



మహాదేవపూర్ ఆగస్ట్ 03 (ప్రజామంటలు): గ్రామంలోని మాదిగలు మాదిగ ఉపకులాలు ఎంఎస్పి అధ్యక్షులు తూడిచర్ల దుర్గయ్య మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచుకున్నారు. సుదీర్ఘమైన 30 సంవత్సరాల పోరాటం ఫలించిందని, ఏబిసిడి వర్గీకరణ వలన విద్యలో, ఉద్యోగంలో, రాజకీయంగా అందరికీ సముచిత స్థానం జరుగుతుందని తూడిచర్ల దుర్గయ్య అన్నారు. మాజీ సర్పంచ్ కొయ్యల మల్లయ్య, మాజీ వార్డ్ మెంబర్ ఆయిల్ల సంధ్య, లక్ష్మణ్, మందపల్లి వెంకటస్వామి, కొయ్యల శ్రీనివాస్, తూడిచెర్ల సుమన్, దేవేందర్, పులియాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం



జగిత్యాల రూరల్ ఆగస్ట్ 03 (ప్రజామంటలు): టి ఆర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానం బిడ్డ పుట్టిన మొదటి అరగంట లోపు పట్టించే ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా వంటిది అని సూపర్వైజర్ జుంబర్తి లావణ్య వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సఖి కేంద్రం నుండి శారద మరియు మహిళ సాధికారిక నుండి గౌతమి అలాగే టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి ఆడపిల్లల పట్ల సంరక్షణ గురించి బేటి బచావో బేటి పడావో విషయంలో కొన్ని విషయాలు వివరించడం జరిగింది. తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు కచ్చితంగా తల్లి పాలు పట్టించాలి. ఆరోగ్యపరమైన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్నప్రాసన చేయడం జరిగింది. అంగన్వాడీ టీచర్స్ వి. వనిత, పి. వసంత డి. రజిత ఆశాలు మంజుల. జయ. లలిత. ఆయా గర్భిణీ బాలింతలు తల్లి తదితరులు పాల్గొన్నారు.

# కోమటి కొండాపూర్ లో తల్లిపాల వార్షికోత్సవం

ఇబ్రహీంపట్నం ఆగస్ట్ 03 (ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కోమటి కొండాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో శనివారం ఘనంగా తల్లిపాలు వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ మాట్లాడుతూ తల్లిపాలలో ఉండే పోషకాలు మొదట వచ్చే ముర్రిపాల గురించి, తల్లిపాల వల్ల తల్లికి బిడ్డకు జరిగే ప్రయోజనాల గురించి, తల్లి పాలు వాడే పద్ధతిలో తల్లికి ఉండే అపోహాలు అనుమానాలను వివరంగా తెలిపారు, తల్లిపాల వల్ల బిడ్డకు రోగనిరోధక శక్తి భవిష్యత్తులో వచ్చే చాలా వ్యాధుల నుండి కాపాడతాయని తల్లికి కూడా బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా బరువు పెరుగుట ఆగిపోతుంది, బిడ్డ సరైన బరువు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతిభ, మాధవి, హెచ్ ఈ ఓ కృపాకర్, హెచ్ ఎస్ మనురమ, ఏఎన్ఎం భవాని, సరిత, హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్, ఆశలు, గర్భిణీలు, కారోబార్, పిల్లలు, పాల్గొన్నారు.



# నేడే జగిత్యాల జిల్లా బ్రాహ్మణుల సమావేశం

**జగిత్యాల ఆగస్ట్ 03 (ప్రజామంటలు):** జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణుల సమావేశం ఆదివారం మధ్యాహ్నం రాయికల్ పట్టణంలోని చారిత్రాత్మక కట్టడం అయిన త్రికూటాలయం గుడికోట ఆవరణలో ఏర్పాటు చేశామని రాయికల్, జగిత్యాల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మునుగోటి రమేష్ శర్మ, మోతె ఉమాకాంత్ శర్మ లు తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గోనాలని వారు కోరారు. బ్రాహ్మణుల సమస్యలు ,జగిత్యాల జిల్లా సంఘం ఏర్పాటు, పండుగలు తదితర అంశాలపై చర్చ ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా ఉన్న సభ్యులందరూ రావాలని కోరారు. చెరుకు మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.



**జగిత్యాల టౌన్ ఎస్సై గా నూతనంగా భాధ్యతలు చేపట్టిన సుధీర్ రావు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు**

# సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం : సంగాల యిార్మియా



జనగామ ఆగస్ట్ 03 (ప్రజామంటలు): ఎస్.సి. ఎబిసిడి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని మాజీ డిసిసి బ్యాంకు డైరెక్టర్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగాల యిార్మియా అన్నారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం వల్ల సాధించిన విజయమని అంటూ మంద కృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు వెలుబడిన వెంటనే అసెంబ్లీ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి ఎస్ సి ఎబిసిడి వర్గీకరణ మొదలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రకటించడం హర్షదాయకమని అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుంటుందని అన్నారు. ఎస్.సి వర్గీకరణ పై అసెంబ్లీలో మాజీ డిప్యూటీ సిఎం,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతునప్పుడు బిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సంగాల యిార్మియా అన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన దళిత సంఘాల నాయకులు



భీమదేవరపల్లి ఆగస్ట్ 03 (ప్రజామంటలు): మండలంలోని కొప్పూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేణికుంట్ల బిక్షపతి సోదరుడు శ్రీనివాస్ వారం రోజుల క్రితం ఆకస్మికంగా మరణించారు. ఈ సందర్భం గా దళిత సంఘాల నాయకులు వారి కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%శ%. శ్రీనివాస్ అంబేద్కర్ సంఘాలలో, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో తెలంగాణ మలిదశ పోరాటంలో అనేక ఉద్యమాలు చేశారని, అంతేకాకుండా కొప్పూర్ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉపాధి కూలీలకు తగిన పని దినాలు కల్పించడంలో చొరవ చూపేవాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు వేముల జగదీష్, అంబాల చక్రపాణి, కొమ్ముల రవీందర్, బైరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్



జనగామ ఆగస్ట్ 03 (ప్రజామంటలు): ధరణి పెండింగ్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.
ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రూపొందించిన నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సీసీఎల్ఏ వెబ్సైట్ (www.ccla.telangana.gov.in) ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కమిషనర్ నవీన్ మిట్టల్ వెల్లడించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రజలు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చని అన్నారు. అనంతరం ఆయా మండలాల తహశీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు జారీచేస్తూ జిల్లాలోని బచ్చన్నపేట లింగాల గణపూరు రఘునాథపల్లి చిల్కూర్ పాలకుర్తి మండలాలలో ధరణి సమస్యల అధికంగా ఉన్నాయని, సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం మండల స్థాయిలో గ్రీవెన్స్ నిర్వహించి జిల్లాస్థాయి గ్రీవెన్సు తగ్గించాలన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలని, సీ.సీ.ఎల్.ఏ కమిషనర్ సూచనల మేరకు వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని సూచించారు. తహసిల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయిలలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వారం పది రోజుల్లోపు క్లియర్ చేయాలన్నారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయి విచారణ చేపట్టి వెంటనే పరిష్కరించాలన్నారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్లో ఉన్న వాటిని ముందుగా పరిశీలన జరిపి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా పరిశీలన జరపాలని ఆర్డీఓలకు సూచించారు. కాగా ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పిస్తున్న అర్జీలను ఆయా శాఖలకు బదిలీ చేయడం జరుగుతోందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని కలెక్టర్ తహసీల్దార్లకు సూచించారు. అర్జీల పరిష్కారానికి చేపట్టిన చర్యలను తెలియజేస్తూ ఆన్లైన్ లో అప్లోడ్ చేసే సమయంలో వివిధ అంశాలను సవివరంగా పేర్కొనాలని అన్నారు. ఏదైనా అర్జీని తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను పొందుపర్చాలన్నారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ డి.ఎస్. కన్న, సంబంధిత అధికారులు, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.



## చిగురుమామిడి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

### మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి

### చిన్న మూల్కనూర్ లో నాటు వేస్తున్న మహిళా రైతులతో మాట ముచ్చట..

### రుణమాఫీపై మంత్రితో రైతన్నల సంతోషం



చిగురుమామిడి ఆగస్ట్ 03 (ప్రజామంటలు): రీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా సుందరగిరి, ఉల్లంపల్లి, చిగురుమామిడి, సీతారాంపూర్, ముదిమాణిక్యం, ఇందుర్తి తదితర గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ భ్యులను, పలు ప్రమాదాల్లో గాయపడ్డ వారిని పరామర్శించి, ర్యం చెప్పారు. చిన్నములకనూర్ గ్రామానికి వెళు ‿ండగా దారిలో వరి నాట్లు వేస్తున్న రైతులతో మంత్రి పొన్నం ముచ్చటించారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ చేస్తుందని, ఇప్పటికే లక్ష లక్ష 50 వేల లోపు ఉన్న వారికి రుణమాఫీ పూర్తయిందని వారికి వెల్లడించారు. ఇటీవల జరుగుతున్న రుణమాఫీపై రైతన్నలు మంత్రి పొన్నంతో సంతోషం వ్యక్తం చేశారు..ఒక వేళ రైతు రుణమాఫీ కానీ వారు ఎవరైనా ఉంటే మండల వ్యవసాయధికారిని కలిసి వివరాలు ఇవ్వాలని రైతులకు సూచించారు. తమ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని, గతంలో పంట నష్టపోయిన వారికి ఎలాంటి నష్ట పరిహారం వచ్చేది కాదని తెలిపారు. వరి నాట్లు ఎలా జరుగుతున్నాయని, వ్యవసాయ పనులు జరుగుతున్న తీరు పై ఆరా బీసీ సంతోషం వ్యక్తం చేశారు. నాటు వేస్తూ మహిళ రైతులు పాడిన పాటలను ఆసక్తిగా గమనించారు. ఈ సందర్భంగా రైతులు వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసు కొచ్చారు. సమస్య పరిష్కారం పై అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంగా పల్లె పొలాల్లో జరుగుతున్న వ్యవసాయ పనులను చూసి మంత్రి పొన్న ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, ఇచ్చిన మాట కట్టుబడి పని చేసే ప్రభుత్వంలో తాను ఉండటం సంతో షంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజి జడ్.పి.టి.సి. గీకూరు రవీందర్, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయంకు పొట్టి శ్రీరాములు పేరు ఆలోచనను విరమించుకోవాలి



జనగామ ఆగస్ట్ 03 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్పు చేసి ఇతరుల పేరు నామకరణ చేస్తామని ఆలోచన చేసినందుకు నిరసనగా శనివారం జనగామ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. పట్టణ ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ తొలి అధ్యక్షులు రాష్ట్ర నాయకులు మహంకాళి హరిశ్చంద్ర గుప్త పాల్గొని మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 40 సంవత్సరాల క్రితం నామకరణ చేసేదాన్ని మార్పు చేస్తా అన్న ఆలోచన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయడం రాష్ట్ర ఆర్యవైశ్యులకు అందరికీ బాధించిందని విచారిస్తున్నామని, వెంటనే ఈ ఆలోచనను విరమింప చేసుకోవాలని, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న పొట్టి శ్రీరాములు జాతీయ నేత అని, మద్రాసు రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అవమానాలు చూడలేక తెలుగు రాష్ట్రాల కోసం ఒక రాష్ట్రం ఉండాలని 58 రోజులు ఆమర నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి అని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన విరమింప చేసుకొని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని మహంకాళి హరిశ్చంద్ర గుప్త అన్నారు. ఈ కార్యక్రమంలో పజ్జూరి గోపయ్య గంగిశెట్టి ప్రమోద్ కుమార్ జైన రమేష్ డాక్టర్ పెద్ది శశిధర్ బెలిదే అంజయ్య అల్లాడి మహేశ్వర్ శివరామ కృష్ణ బెలిదే శ్రీధర్ అయిత శ్రీనివాసులు గట్టు రాధా కిషన్ పబ్బ నాగేశ్వరరావు ఎర్రం ప్రసాద్ జైన వెంకటరమణ ఐత శ్రీకాంత్ ఎర్రం శ్రీధర్ కందుకూరి నాగరాజు లగిసెట్టి శంకర లింగం బాల నారాయణ కొత్తూరు శ్రీకాంత్ మెతుకు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ ద్వారా భూములు క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలి



జనగామ ఆగస్ట్ 03 (ప్రజామంటలు): సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ఆర్ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. నివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ తో పాటు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణను పారదర్శకంగా చేపట్టాలన్నారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీల పరిధిలో 61 వేల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కార దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రభుత్వ భూములను కాపాడుతూనే ప్రభుత్వ అనుమతి లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణను మూడు దశల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను చేపట్టేందుకు వీలుగా కమిటీలను రూపొందించాలని, అందుకు రెవెన్యూ మున్సిపాలిటీ ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా బృందాలుగా ఏర్పడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూముల క్రమబద్ధీకణపై జిల్లా, మండల, మున్సిపాలిటీ పరిధిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అవసరమైతే అదనపు బృందాలకు సిబ్బందిని నియమిస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ అధికారిని తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

### జగిత్యాల టవర్ సర్కిల్ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు

### ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




జగిత్యాల ఆగస్ట్ 03 (ప్రజామంటలు): నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఈరోజు జగిత్యాల పట్టణం లోని టవర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమ%శీ%లో రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన 64 సీసీ కెమెరాలను డాక్టర్స్ అసోసియేషన్, మెడికల్ షాప్ ఓనర్స్, స్థానిక వ్యాపారులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని,నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడు తుందన్నారు. సిసి కెమెరాల ద్వారా సేకరించిన సాక్ష్యాల ద్వారా నేరస్థుడు పాల్పడిన నేరాన్ని కోర్టు నిరూపించ వచ్చని అన్నారు. ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు. సీసీ కెమెరాలను ప్రధాన రోడ్డు మార్గాల్లో ఏర్పాటు చేయడం ద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలపై తగు సమీక్షా జరిపి రోడ్డు ప్రమాదాల నివాణకు తగిన జాగ్రత్త లో తీసుకోవచ్చు అన్నారు. జిల్లా ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు లో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో సహాయ సహకారాలు అందించిన డాక్టర్స్ అసోసియేషన్, మెడికల్ షాప్ ఓనర్స్, మరియు వ్యాపారులను జిల్లా ఎస్పీ సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ మరియు ఎస్.ఐ. లు పోలీస్ సిబ్బంది, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సైదాపూర్ మండల కార్యవర్గ ఎన్నిక నేడే



సైదాపూర్ ఆగస్ట్ 03 (ప్రజామంటలు):
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నికలు సైదాపూర్ మండలంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఈ నేడు 04-08-2024 ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు మండల పరిధిలో ఉన్న అంబేద్కర్ అభిమానులు యువకులు మరియు అంబేద్కర్ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని మరియు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల కార్యవర్గాన్ని ఎంపిక చేసే ప్రక్రియలో మీ వంతు బాధ్యతగా పాల్గొనవలసిందిగా కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు వారితోపాటు జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ వంతడుపుల మహేష్ తో పాటు జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల మహేందర్, రాష్ట్ర కార్యదర్శి సాంబారి కొమురయ్య హాజరుకానున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అందే వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మండల వ్యాప్తంగా ఉన్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంబేద్కర్ ఆశయ సాధనలో విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




జనగామ గవర్నమెంట్ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలో నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన పావని కుమారిని శనివారం జనగామ గవర్నమెంట్ కళాశాలల సీడీసీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానుంచారు. గవర్నమెంట్ కళాశాలల అభ్యున్నతి కోసం ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్న వెంకటేశ్వర్లు.



# తక్షణమే కులగణన షెడ్యూలు ప్రకటించాలి

జనగామ ఆగస్ట్ 03 (ప్రజామంటలు):
కేంద్ర ప్రభుత్వం కుల గణన అంశాన్ని ఏదైనా చేసే విధంగా కులాలు లేని వారే కుల గణన అంశాన్ని కోరుకుంటారని వ్యాఖ్యలకు నిరసనగా బీసీ సంక్షేమ సంఘం, యువజన విభాగం జనగామ జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్,రాష్ట్ర నాయకులు చిర్ర వీరస్వామి ఆధ్వర్యంలో శనివారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరసన తెలియజేసి అనంతరం వినతిపత్రం అందజేశారు. బిజెపి రాష్ట్ర పార్టీ తమ వైఖరి తెలియజేయాలని, అందుకే 42 శాతం రిజర్వేషన్లు అన్ని రంగాలలో అమలుకై షెడ్యూలు తొమ్మిదిలో పెట్టి పార్లమెంట్‌లో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే కులగణన షెడ్యూలు ప్రకటించి ఇచ్చిన హామీ మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచి తర్వాతనే స్థా నిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ పిలుపు మేరకు బీసీ సంక్షేమ సంఘం, బీసీ యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కామారెడ్డి జిల్లాలో బీసీ డిక్లరేషన్ శిలా శాసనాలు అనే పేరు ప్రకటించినట్లు, తక్షణమే కుల గణన చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ స్థానిక సంస్థలకు పెంచుతారని ఆరోజు ఆ సభలో తెలపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా బీసీ నాయకులు గుర్రాల సురేష్ ముదిరాజ్, మారబోయిన శ్రీనివాస్ యాదవ్, భాస్కర్, సిహెచ్ నాగేష్, శ్రీకాంత్, సాంబరాజు యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ వరద బాధితుల కోసం సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

## జాతీయ విపత్తుగా ప్రకటించాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



జమ్మికుంట ఆగస్ట్ 03 (ప్రజామంటలు):
కేరళ రాష్ట్రం వయనాడులో సోమవారం అర్ధరాత్రి వర్షం చేసిన ప్రళయ నాదానికి ఊళ్ళకు ఊర్లు స్మశానాలు అయ్యాయని, కొండలు అమాంతం వచ్చి ఇళ్లను కబళించాయని వందలాదిమంది చనిపోయారని,ఈ విపత్తు నుండి క్షతగాత్రులను, ప్రజలను కాపాడాలని, బాధితులను అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కేరళ వరద బాధితుల సహాయార్థం జమ్మికుంటలో విరాళాల సేకరించి వాసుదేవా రెడ్డి మాట్లాడారు. జడివానకు ముంచెత్తిన వరదలకు తోడు కొండచరియలు విరిగిపడి కేరళ రాష్ట్రం వాయనాడుజిల్లా బిక్కుబిక్కుమంటూ వనిగిపోయిందని, ఇప్పటివరకు 300 మంది మరణించారని, అనేకమంది గల్లంతయ్యారని సహాయక చర్యలు అక్కడి ప్రభుత్వం ముమ్మరం చేసిందని గుర్తు చేశారు. 50 శిబిరాల్లో 10,000 మంది బాధితులకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఇలాంటి విపత్తు సంభవించిన సమయంలో కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతనుండి తప్పుకొని రాజకీయాలు మాట్లాడడం సరికాదు అన్నారు. యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన ఈ ప్రకృతి విలయం మాటలకందని మహా విషాదం అన్నారు. వందలాది మంది నిద్రలోనే సమాధి అయ్యారని, మరెందరో గల్లంతయ్యారన్నారు. వందల ఇల్లు పేక మేడల కూలిపోయాయన్నారు. శిథిలాల కింద ఉండి వినిపించే ఆర్తనాదాలు హృదయాన్ని మెలివేస్తూనే ఉంటాయన్నారు. మరు భూమిని తలపిస్తున్న వైనాడు గ్రామాల్లో సైన్యం బాధితులకు బాసటగా నిలిచిందన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం ఉదారంగా సహాయం చేయాలని వాసుదేవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు జక్కుల రమేష్,చెల్పూరి రాములు, జక్కుల రమేష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, సిరికొండ పోచయ్య, చల్ల సంపత్, ప్రశాంత్, రాజేందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఐసి ఆధ్వర్యంలో "తోడు నీడ" విజేతల సమ్మేళనం

జమ్మికుంట ఆగస్ట్ 03 (ప్రజామంటలు):
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ డివిజనల్ ఆఫీసు వారు తోడు నీడ అనేటువంటి కాంపిటీషన్ నిర్వహించి విజేతల సమ్మేళనము కార్యక్రమమును నిర్వహించారు ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఈ కార్యక్రమము నిర్వహించారు ఈ సందర్భంగా ఎల్ఐసి డివిజనల్ ఆఫీస్ వారు ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానమునకు రూపాయలు 50,000 విలువ కలిగిన బ్లూ స్టార్ కూల్ వాటర్ డిస్పెన్సర్ను దేవస్థానానికి విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆదిలాబాద్ నిర్మల్ తదితర జిల్లాల నుండి 400 మంది ఏజెంట్లు పాల్గొన్నారు సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్ వి ప్రసాదరావు మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్ కె. శ్రీనివాస్, మేనేజర్ సేల్స్ రాజేష్ కన్నా, హుజురాబాద్ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ శ్రీధర్, జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ విక్టర్ ఇమ్మానుయేల్, హుజురాబాద్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ బి. సమ్మయ్య లియాఫీ నాయకులు పంజాల ప్రభాకర్, చందుపట్ల నరసింహారెడ్డి, బాలసాని రవీందర్, ముకిరాల సంపత్ రావు, కొండా తిరుపతి ఆదిలాబాద్, నిర్మల్, కరీంనగర్ జిల్లాల నుండి 400 ఏజెంట్ మిత్రులు అర్హత సాధించిన వారికి సన్మానం వేద ఆశీర్వచనము కార్యక్రమము నిర్వహించడం జరిగింది.



# ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ను వ్యతిరేకిస్తూ బి.ఆర్.ఎస్. విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ధర్నా



కరీంనగర్ ఆగస్ట్ 03 (ప్రజామంటలు):
కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ సత్య దూరంగా ఉన్నదని నిరసిస్తూ శనివారం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నగరములోని స్థానిక శ్రీ రాజ రాజేశ్వర డిగ్రీ కాలేజ్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాష్ట సమితి విద్యార్థి విభాగం శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జి చుక్క శ్రీనివాస్ మరియు బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ యువజన విభాగం ప్రతినిదులు వొడ్నాల రాజు, నారదాసు వసంత రావు, బొంకూరి మోహన్ ఈ కార్యక్రమానికి హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.. సీఎం డౌన్ డౌన్ అంటూ నినందించారు.. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల తర్వాత రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని అబద్ధపు హామీలు చేసి అధికారం లోకి వచ్చిందని.. అయితే నిన్న ప్రభుత్వం విడుదల చేసినటువంటి జాబ్ క్యాలెండర్ సత్య దూరంగా ఉందని, సరైన వివరాలు లేకుండానే జాబ్ క్యాలెండర్ ప్రకటించారని, జాబ్ కేలండర్ లో నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారు, పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారు, ఫలితాలను ఎప్పుడు ప్రకటిస్తారు, నియామక పత్రాలు, ఎప్పుడు అందజేస్తారని వివరాలు లేకుండానే జాబ్ క్యాలెండర్ ప్రకటించారని.. జాబ్ క్యాలెండర్ అనేది సత్య దూరంగా ఉందని దీన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ నిరుద్యోగుల తరఫున మేము నిరసన కార్యక్రమాన్ని నిర్వహించామని ఇప్పటికైనా ప్రభుత్వం యుపిఎస్సి తరహాలో సరైన వివరాలతో కూడిన జాబ్ కేలండర్ ను ప్రకటించాలని లేనిపక్షంలో విద్యార్థి విభాగం తరఫున సీఎం క్యాంపు కార్యాలయం ను ముట్టడిస్తామని వారు వెల్లడించారు... ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.వి. శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జి చుక్క శ్రీనివాస్, బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ యువజన విభాగం ప్రతినిధులు వొడ్నాల రాజు, నారదాసు వసంతరావు, బొంకురి మోహన్, మహ్మద్ అఫ్రోజ్ ఖాన్, అన్వేష్, సాయికుమార్, శశాంక్, మామిడిపల్లి సాయికుమార్, కృష్ణ, పవన్, అంజన్, థామస్, వివేక్, వెంకటేష్, సాదిక్, మియాల్, కార్తీక్, సురేష్, రమేష్, రాజు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



# ఒక లక్ష ఇరవై ఒక్కసార్లు 'రామనామం' రాసిన మహిళా భక్తురాలు

జనగామ ఆగస్ట్ 03 (ప్రజామంటలు):
జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ నివాసిని వైష్ణవి అనే మహిళా భక్తురాలు శ్రీరాముడి పై ఉన్న భక్తితో ఏకంగా ఒక లక్ష ఇరవై ఒక్కసార్లు సార్లు శ్రీరామ శ్రీరామ అని రాశారు. మది మదిలో మధురంగా మోగే మంత్ర%శీ% రామ మంత్రం. అలాంటి శ్రీ రాముని అనుగ్రహం కోసం ఒక లక్ష ఇరవై ఒక్కసార్లు రాశాను అని,సమస్త పాపాలను హరింపచేసి సకల పుణ్యఫలాలను అందించే శక్తి ఒక శ్రీ రామ నామానికి మాత్రమే ఉందని, రామ అనే రెండు అక్షరాలు ధర్మమార్గాన్ని సూచిస్తూ మోక్షమార్గంలో పయనించేలా చేస్తుంది అని, ఇందుకోసమే రామ అని రాయడం అనేది మన దేశంలో ఉన్న ఆచారం అని, అయోధ్యలో రామా గుడి కట్టే రోజు గుడిలో జరిగిన శ్రీరాముడి పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు చుంచు శ్రీకాంత్ చెప్పిన మాటలకు ప్రేరణ చెంది ఒక లక్ష ఇరవై ఒక్క సార్లు శ్రీరామ నామం రాసినందుకు ఆ కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేసిన వైష్ణవి అనే మహిళ భక్తురాలు. శ్రీ రామ అని రాసిన పుస్తకాలను శ్రీ ఉమామహేశ్వర గుడి అయ్యగారు సాంబమూర్తి అందించారు. పుస్తకాలను శ్రీ సీతారాముల పాదాల వద్ద ఉంచి పూజించి గుడిలో భద్రపరచారు. ఈ కార్యక్రమంలో సౌమ్య, అనురాధ, హైమా, రాణి మహిళా భక్తులు పాల్గొన్నారు.



# ఖరీఫ్ సాగుకు వెంటనే నీటిని విడుదల చేయాలని ప్రభుత్వానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి వినతి..

జగిత్యాల ఆగస్ట్ 03 (ప్రజామంటలు):
ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసే ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్ట్ నీటి మట్టం దాదాపు 45 టిఎంసీ లకు చేరుకుంటున్న నేపథ్యంలో ఎల్ ఎం డీ ఎగువ భాగానికి జగిత్యాల జిల్లా రైతులకు ఖరీఫ్ పంట సాగుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని ప్రభుత్వానికి శనివారం లేఖ రాసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ పై రైతులు ఆధారపడి లక్షలాది ఎకరాల్లో పంట సాగు చేస్తున్నారని,ఎస్ ఆర్ ఎస్ పి ఆయకట్టు సాగుకు నీరు విడుదల చేసెందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు.

# బదిలీపై వెళుతున్న సబ్ రిజిస్టార్ కు జిల్లా డాక్యుమెంట్ రైటర్లు, పలువురు వెండర్లచే సన్మానం




జగిత్యాల ఆగస్ట్ 03 (ప్రజామంటలు): సబ్ రిజిస్టార్ కిషన్ నాయక్ ను శనివారం మధ్యాహ్నం 3 గంటలకు జగిత్యాల డాక్యుమెంట్ రైటర్లు, పలువురు వెండర్లు పూల బొకే అందించి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఇటీవల బదిలీల్లో భాగంగా ఆయన భీమదేవరపల్లి సబ్ రిజిస్టర్ గా బదిలీ కాగా ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ విధుల్లో చేరిన నాటి నుంచి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రమేశ్, పుప్పాల అశోక్, మోహన్ రావ్ కడలి, రాజా శేఖర్, ఇర్ఫాన్, రిజ్వాన్, రవి, రాజారామ్, భోగ శ్రీను, దిండిగాల శ్రీనివాస్, జనార్దన్, శంకర్, రషీద్, ముజఫర్, స్టాంప్ వెండార్ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. అంతకుముందు డాక్యుమెంట్ రైటర్లు కిషన్ నాయక్ సేవలను కొనియాడారు.

## సాంప్రదాయ నృత్య కళాకారిణి యామిని

# యామినీ కృష్ణమూర్తి కన్నుమూత





ప్రముఖ భరతనాట్యం, కూచిపూడి కళాకారిణి యామినీ కృష్ణమూర్తి(84) వయస్సురీత్యా అనారోగ్య సమస్యలతో ఢిల్లీలోని అపోలో ఆసుప్రతిలో శనివారం తుదిశ్వాస విడిచారు. యామినీ కృష్ణమూర్తి. నాట్య కళతో పెనవేసుకున్న ఈ పేరు వినని భారతీయులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ మూడు సొంతం చేసుకున్న ప్రతిభాశాలి. నాట్య కళా రీతు లైన భరత నాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాలలో పరి పూర్ణత్వం సాధించిన ప్రముఖ నాట్య శాస్త్ర కోవిదు రాలు. దేశ విదేశాల్లో వేలాది నాట్య ప్రదర్శనలు ఇవ్వడమే కాక, విదేశాల్లో కూచిపూడి నాట్యానికి మిగుల ప్రచారం కల్పించిన ప్రతిభాశాలి.

వివిధ రకాల నృత్యాలను కళా పూర్ణులైన గురువుల వద్ద ఎంత నేర్చుకున్నా, తనదంటూ ప్రత్యేక ఒరవడి, బాణీని ఏర్పరకుని ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ప్రదర్శించేది ఏ నాట్య రకమైనా, ఒకదాని కొకటి మేళవింపు కాకుండా, సాంప్రదాయ పద్ధతులను అతిక్ర మించకుండా, నృత్య రీతులను కలగాపులగం చేయకుండా ప్రదర్శించడం ఆమెకే సొంతం.

అంతర్జాతీయ స్థాయిలో కూచిపూడి నర్తనానికి ఖ్యాతి రావడానికి చాలా కాలం ముందే ఈమె అమెరికా, ఐరోపా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనేషియా, బ్యాంకాక్, సింగపూర్, బర్మా ఇత్యాది ఎన్నోదేశాలు పర్యటించి ఆయా చోట్ల నృత్య ప్రదర్శనలిచ్చి, భారతీయ నాట్య గొప్ప తనాన్ని చాటి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా, మదనపల్లిలో 1940 డిసెంబరు 20న జన్మించిన ఆమె కుటుంబంతో పాటు తమిళనాడు లోని చిదంబరంలో స్థిరపడింది.

ఆమె పూర్తి పేరు యామినీ పూర్ణతిలకం. తన తండ్రి ప్రోత్సాహంతో తన 5వ ఏట చెన్నైలోని రుక్మిణీదేవి అరండేల్ కళాక్షేత్రంలో భరత నాట్యము నేర్చుకోవడము ప్రారంభించింది. భరత నాట్యంలో ఈమె గురువులు కాంచీపురం ఎల్లప్ప పిళ్ళై, చొక్కలింగం పిళ్ళై, బాలసరస్వతి, తంజావూర్ కిట్టప్ప, దండాయుధ పాణి, మైలాపూర్ గౌరి అమ్మ మొదలైనవారు. ఈమె వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, చింతా కృష్ణమూర్తి, పసుమర్తి వేణుగోపాల కృష్ణశర్మ వంటి వారి వద్ద కూచిపూడి నేర్చింది. పంకజ చరణ్‌దాస్, కేలూచరణ్ మహాపాత్రల వద్ద ఒడిస్సీ నేర్చుకొన్నది. ఎం.డి.రామనాథన్ దగ్గర కర్ణాటక సంగీతం, కల్పక్కం స్వామినాథన్ దగ్గర వీణ నేర్చుకొంది. కర్ణాటక సంగీతం కూడా నేర్చుకుని పాటపాడ్నుతూ, భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో ప్రావీణ్యం సంపాదించి, యామిని 1957లోతన 17వ యేట చెన్నైలో 1957వ సంవత్సరంలో తొలి నృత్య ప్రదర్శన ఇచ్చింది. అప్పటి నుంచి వేలాదిగా ప్రదర్శనలిచ్చి దేశ, విదేశాల్లో పేరు పొందినది. 20సంవత్సరాల వయసు వచ్చే సమయానికి ఈమె ఒక ప్రతిభావంతురాలైన నర్తకిగా గుర్తింపు పొంది, తన మకామును ఢిల్లీకి మార్చింది.

దేవులపల్లి కృష్ణశాస్త్రి ఆకాశవాణి కోసం రచించిన క్షీరసాగర మధన" నృత్య రూపకాన్ని కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రంలో, మొదటి సారి యామినీ కృష్ణమూర్తి "విశ్వమోహిని" పాత్రలో, ధన్వంతరి, మహావిష్ణువు పాత్రల్లో వేదాంతం సత్యనారాయణ శర్మ నటించి ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. భామాకలాపం"లో సత్యభామగా అవతరించే వైఖరి, "మండూక శబ్దం"లో కృష్ణదేవరాయల ప్రశస్తిని లీలగా చూపే అభినయం, భంగిమల్లోని ఠీవి, ఔచిత్యం, "సింహాసనస్థితే" శ్లోకంలో దేవిని కళ్ళకు కట్టిస్తూ పట్టే భంగిమలు, "కృష్ణశబ్దం"లో భావతీవ్రత, లాలిత్యం, వైవిధ్యం ఈమె ప్రతిభకు తార్కాణాలు. వేదాలకు కొన్ని పసందైన జతులతో ఈమె కూర్చిన నృత్యం ఈమె పాండిత్యానికి ఉదాహరణ. కూచిపూడి నృత్యానికి సంబంధించి డీవీడీలు విడుదల చేసింది. తన నృత్యప్రస్థానాన్ని "రేణుకా ఖాండేకర్" సహకారంతో "ఎ ప్యాషన్ ఆఫ్ డాన్స్" పేరుతో పుస్తకంగా రాసింది.

"నృత్యమూర్తి" సీరియల్‌ను పదమూడు భాగాలుగా ఆమె రూపొందించి దూరదర్శన్‌లో ప్రసారం చేసింది. మన సంస్కృతీ వైభవానికి గోపురమై నర్తనశిల్పాల ఆధారంగా, స్థలపురాణాలు, చరిత్ర జోడించి వ్యాఘ్రపాద, పతంజలి సూక్తులు, కర్ణాటక సంగీతం రుచిచూపిస్తూ ఈ సీరియల్‌లో నృత్య సర్వస్వాన్ని ఇమిడ్చి చూపించింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా నియమించ బడింది.

న్యూఢిల్లీలోని ఇందిరా ప్రియదర్శిని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మ్యూజిక్ అండ్ డాన్స్ అనే సంస్థకు ఈమె డైరెక్టరుగా సేవలను అందించడం తో పాటు, ఢిల్లీలో నృత్య కౌస్తుభ కల్చరల్ సొసైటి యామిని స్కూల్ ఆఫ్ డాన్స్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసి యువతకు భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో శిక్షణ అందించడంపై ప్రధానంగా దృష్టి సారించింది. ఫిలింస్ డివిజన్ ఆఫ్ ఇండియా 1971లో ఏల్చూరి విజయరాఘవ రావు సంగీత దర్శకత్వంలో "యామినీ కృష్ణమూర్తి" పై 20 నిమిషాల ఒక డాక్యుమెంటరీ సినిమా తీసింది.

క్షీరసాగర మథనం నృత్య నాటికను భారత మలి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ ముందు ప్రదర్శించి ఆయన నుండి ,"భామావేణీ" బిరుదును అందుకున్నది. అంతే కాక యామిని సేవలను గుర్తించిన ప్రభుత్వం 1968లో పద్మశ్రీ 2001లో పద్మ భూషణ్ 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలను ప్రదానం చేసింది. 2014లో మహిళా దినోత్సవం సందర్భంగా శాంభవి స్కూల్ ఆఫ్ డాన్స్ సంస్థ యామినికి నాట్య శాస్త్ర పురస్కారాన్ని అందించింది

2017లో విశాఖపట్నంలో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ వారు ఈమెకు స్వర్ణకమలం బహూకరించి "నాట్య విద్యాభారతి" అనే బిరుదును ఇచ్చి సత్కరించారు. వివాహం చేసుకోకుండా అవివాహితగానే వుండి నాట్యరంగానికి తన పూర్తి జీవితాన్ని అంకితం చేసిన కళా తపస్వి నిగా గుర్తింపు పొందినది.

**రామ కిష్టయ్య సంగన భట్ల.**
**9440595494**

# ఆర్టీసీ డ్రైవర్ మనోహర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

### కుమారునికి ఆర్టీసీలో ఉద్యోగం అందిస్తాం

### ప్రభుత్వపరంగా ఆదుకుంటాంరవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి ఆగస్ట్ 03 (ప్రజామంటలు): కరీంనగర్ వన్ డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేస్తున్న చిట్యాల మనోహర్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో శనివారం గునుకులపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని అరకాలపల్లి లో మృతుని కుటుంబ సభ్యులను బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. మనోహర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మంత్రితో స్థానిక నాయకులు మాట్లాడుతూ మనోహర్ రెడ్డి ఆర్టీసీ డ్రైవర్ గా వృత్తిపట్ల ఎంతో నిబద్ధతతో పని చేస్తూ డ్రైవర్ గా తన డ్యూటీని సక్రమంగా నిర్వహించేవాడని, ఉద్యోగ రీత్యా ఉమ్మడి జిల్లాల్లో ఏ డిపోకు ట్రాన్స్ఫర్ చేసినా పనిచేసిన చోట మంచి గుర్తింపు తెచ్చుకునే వాడని, ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యాలకు చేర్చే వాడని, ఆర్టీసీకి కూడా నష్టం కలగకుండా చూస్తూ తన వృత్తిని ఎంతో నైపుణ్యతతో,నమ్మకంతో చేసేవాడని అలాంటి వ్యక్తి అదే ఆర్టీసీ డిపోలో క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ప్రాణాలు పోగొట్టుకోవడం అత్యంత బాధాకరమని, ఆయన మరణం వారి కుటుంబానికి ఎంతో తీరనిలోటని ఆయన కుటుంబాన్ని ఆర్టీసీ యాజమాన్యం ఆదు కోవాలని, కుటుంబంలో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇవ్వాలని, సంస్థ నుండి ఆయనకు రావలసిన అన్ని రకాల బెన్ ఫిట్స్ ఆర్టీసీ అందించేందుకు కృషి చేయాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు. ఆర్టీసీ ఉద్యోగి చిట్యాల మనోహర్ రెడ్డి మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామని సంస్థ తో మాట్లాడి విరి కుమారునికి వెంటనే ఆర్టీసీ లో ఉద్యోగము వచ్చేల కృషి చేస్తానని ప్రభుత్వపరంగా ఆదుకుంటా మని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తాజా మాజీ జెడ్పిటిసి గికురు రవీందర్, వరుకోలు




ఎక్స్. ఎంపీటీసీ నిర్మల జయరాజు, నాయకులు చిటిమల రవి, దాసరి ప్రవీణ్ కుమార్, చిట్యాల బాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కూన బాలయ్య, చింతపూల నరేందర్, డాక్టర్ రాజేందర్, అందే సురేష్, సాంబమూర్తి, బాబు మియా, పరశురాములు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులువ, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# స్కూల్లో కలర్స్ డే వేడుకలు

సైదాపూర్ ఆగస్ట్ 03 (ప్రజామంటలు):
సైదాపూర్ మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కలర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులు రంగు రంగుల డ్రెస్ లల్లో హాజరయ్యారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనగోని తిరుపతి గౌడ్, ఉపాధ్యాయులు వున్నారు.





# దోమల నివారణపై బస్తీ వాసులకు స్టూడెంట్స్ అవేర్నెస్

సికింద్రాబాద్ ఆగస్ట్ 03 (ప్రజామంటలు):
ప్రస్తుత వానకాలంలో దోమల వ్యాప్తితో కలుగు అనారోగ్యాలు, రోగాలపై భోలక్ పూర్ లోని కృష్టవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు కృష్ణానగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. జీహెచ్ఎమ్సీ ఎంటమాలజీ సిబ్బంది తో కలసి విద్యార్థులు బస్తీలో తిరిగి దోమల ఉత్పత్తి, వ్యాప్తి, అవి కుట్టడం వలన కలుగు డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులపై వివరించారు. దోమల వృద్ధి చెందే సైకిల్ ను వారు చిత్రపటాలతో తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై పాటించాలని, ఇంటి పరిసరాల్లో ఒక్క చుక్క కూడ నీరు లేకుండా పొడిగా ఉంచాలని, దీని వలన దోమలు వృద్ధి చెందవన్నారు. దోమలు, వాటి వ్యాప్తి, నివారణ, వాటితో కలుగు అనారోగ్యాలపై కాలనీ వాసులకు చాలా చక్కగా వివరించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులను, కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో జీహెచ్ఎమ్సీ ఎంటమాలజీ ఏఈ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది రాజేందర్ రెడ్డి, రాజేశ్వర్, సాదిక్, రాజేందర్, అన్సారీ బేగ్, టి. అరుణ పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు వినతి



సికింద్రాబాద్ ఆగస్ట్ 03 (ప్రజామంటలు): ఈనెల 11, 12 తేదీల్లో బన్సీలాల్ పేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో నిర్వహించే బోనాల వేడుకల సందర్భంగా మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ బన్సీలాల్ పేట డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేశన్ రాజు శనివారం సికింద్రాబాద్ జీహెచ్ఎమ్సీ జోనల్ కమిషనర్ రవికిరణ్ కు వినతిపత్రాన్ని అందచేశారు. బోనాల జాతర జరిగే ప్రాంతాల్లో లైటింగ్, శానిటేషన్, ప్యాచ్ వర్క్, చెట్ల కొమ్మల తొలగింపు, మట్టికుప్పల తొలగింపు లాంటి సమస్యలను పరిష్కరించి, ఏర్పాట్లు చేయాలని ఈమేరకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ రాసిన లేఖను వారు అధికారులకు అందచేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎమ్ సీ డీఈ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, మహేందర్ గౌడ్, హరిచారి, ముక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తల్లి పాలతోనే పిల్లల ఆరోగ్యం బేష్

జనగామ ఆగస్ట్ 03 (ప్రజామంటలు):
జనగామ జిల్లా గానుగుపహాడ్ గ్రామంలోని అంగన్ వాడీ రెండో సెంటర్లో ఏర్పాటు చేసిన ఆగస్టు 1-7 వ తారీకు వరకు తల్లిపాల వారోత్సవాలు జరగనున్నాయి. అందులో భాగంగా పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పౌష్టికాహారాన్ని అందించారు. పిల్లలకు పాలను పట్టించి అమ్మ పాలు అమృతం కన్న మిన్న అనే అని గర్భిణీ బాలింతలకు తెలిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత ముఖ్య అతిథి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు దడిగ పద్మ, ఆశ వర్కర్ సునీత గర్భిణీ బాలింతలు ప్రణీత లక్ష్మి కృష్ణవేణి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

